


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




సంపుటి: 04 సంచిక: 198 హైదరాబాద్ సంపాదకులు బి. అనిల్ కుమార్ 27 మంగళవారం ఆగస్టు 2024 పేజీలు: 8 వెల: రూ. 6/-



# అధికారులపై? చర్యలేంటి

ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తోంది.ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను హైడ్రా ద్వారా తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. అయితే ఇక్కడ గుమనించాల్సిన విషయం ఒకటి ఉంది. ఈ అక్రమకట్టడాలకు నాడు అనుమతులు ఇచ్చింది కూడా ప్రభుత్వాలే! ఒక ఇంటి నిర్మానం చేపట్టాలంటే దానికి ఎన్నో పర్మిషన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లో భవనం కట్టాలంటే జీహెచ్‌ఎంసీని ఆశ్రయించాల్సిందే! దానికి ఆన్‌లైన్ పోర్టల్ కూడా అందుబాటులో ఉంది. అప్లికేషన్ సబ్మిట్ చేసుకున్న తర్వాత అనేక డాక్యూమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఈ పత్రాలన్ని వ్యాలిడ్‌గా ఉండాల్సిందే!

- అక్రమ కట్టడాలపై 'హైడ్రా' ఉక్కుపాదం
- బఫర్ జోన్‌లో అమ్మకాలు, కోనుగోళ్లు, నిర్మాణాలు ఎలా...
- అనుమతులు ఇచ్చింది అధికార యంత్రాంగమే...
- ప్రభుత్వాలే పర్మిషన్ ఇచ్చి...సర్కారే కూల్చేస్తుందా...
- చెరువులని తెలిసి అనుమతి ఎలా ఇచ్చారు..
- ప్రశ్నిస్తున్న బీజేపీ, బీఆర్ఎస్

**హైదరాబాద్, ఆగస్టు 26** కూల్చడం ఈజీ.. నిర్మించడం కష్టం.. హైడ్రా పేరిట అక్రమ నిర్మాణాలు కూల్చడం సబబే కావొచ్చు.. అయితే అసలు ఈ అక్రమ కట్టడాలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ప్రభుత్వ ఆధినంలో పనే చేసే యంత్రాంగాలే కదా? అంటే పర్మిషన్లు ఇచ్చేది ప్రభుత్వాలే.. కూల్చేది ప్రభుత్వాలేనా? మధ్యలో బలైపోయేది ఎవరు? అధికారుల దగ్గర నుంచి అనుమతులు తెచ్చుకున్న తర్వాతే కదా ఎవరైనా

మిగతా 2లో

త్వరలో అన్ని వర్సిటీలకు
# వీసీల నియమాకం

- ప్రిలిమ్స్ పూర్తి చేసి వారు అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలి
- ఇతర రాష్ట్రాలతో పోలిస్తే మనం వెనుకబడ్డాం
- పెద్ద సంఖ్యలో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

2



ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద



2

# 31 వరకు భారీ వర్షాలు

హెచ్చరించిన వాతావరణశాఖ



2

ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది.

# అంతా పక్కా ప్లాన్‌తో

- 200 కోట్ల నిధులు... 3వేల మంది సిబ్బంది..
- దూకుడుగా వెళ్తున్న హైడ్రా
- దేశవ్యాప్తంగా చర్చ

**హైదరాబాద్, ఆగస్టు 26** తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు హైడ్రా పేరు మారుమోగుతోంది. హీరో నాగార్జునకు చెందిన ఎన్ కన్వెన్షన్ కూల్చివేతతో హైడ్రా గురించి దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది. దీంతో అసలు హైడ్రా ఎలా పనిచేస్తుంది.. దీన్ని లీడ్ చేసే ఐపీఎస్ అఫీసర్ ఏవీ రంగనాథ్ ఏం చేస్తున్నారు.. హైడ్రా లీస్ట్‌లో ఇంకా ఎవరి అక్రమ కట్టడాలు ఉన్నాయనే చర్చ జరుగుతోంది హైడ్రా ఏర్పాటైనప్పటి నుంచి ఇప్పటి వరకు దాదాపు 100 ఎకరాల విస్తీర్ణంలోని అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. హైదరాబాద్ నగరంలోని చింతల్ చెరువులో ఒకేరోజు 50 భవనాలను నేలమట్టం చేశారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో గండిపేట జలాశయం దగ్గర 20 భవనాలను కూల్చేశారు. కాటేదాన్‌లో ఒక చెరువులోని ఆక్రమణలను కూల్చేస్తుండగా.. స్థానిక ఎమ్మెల్యే అడ్డువచ్చారు. దీంతో ఆయన్ను అరెస్టు చేసి మరీ హైడ్రా బృందం తన పనిని పూర్తి చేసింది.రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. ఓఆర్ఆర్ లోపలి భాగంలో ఉన్న మొత్తం ఆక్రమణల తొలగింపు, రక్షణకు హైడ్రాను ఏర్పాటు చేశారు. దీని కోసం బడ్జెట్‌లో రూ.200 కోట్లు కేటాయించారు. హైడ్రా కోసం 3వేల మంది సిబ్బందిని నియమిస్తామని.. ఒక పోలీస్ స్టేషన్‌ను ఏర్పాటు చేస్తామని చెప్పారు.



ఇటు సిబ్బంది.. అటు నిధులు ఉండటంతో.. హైడ్రా దూకుడుగా వెళ్తోంది.తెలంగాణలో ఎంతో మంది అధికారులు ఉన్నా.. హైడ్రాను లీడ్ చేయడానికి సీఎం రేవంత్ రెడ్డి.. ఏవీ రంగనాథ్‌ను కమిషనర్‌గా నియమించారు. రంగనాథ్ కూడా ఆయన మార్క్ చూపిస్తున్నారు. రంగనాథ్ మొదట చెరువుల ఆక్రమణపై సమగ్ర అవగాహన కోసం.. రిమోట్ సెన్సింగ్ ఏజెన్సీ నుంచి శాటిలైట్ చిత్రాలను తెప్పించారు. ఆక్రమణల తీరును నిపుణులతో అంచనా వేయించి జాబితాను సిద్ధం చేశారు.హైడ్రా ఏర్పాటైన మొదటి వారం నుంచే కూల్చివేతలు ప్రారంభించారు. భారీ ఆక్రమణలను మిగత 2లో

ప్రభుత్వ స్థలాలు
# పేదలకే దక్కాలి

- బడా బాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే కఠిన చర్యలు
- ఉద్యోగులు అంకితభావంతో పని చేయాలి
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2



ఆర్టీసీలో
# జంగ్ సైరన్

- నేడు నల్లబ్యాడ్జీలతో రాష్ట్రవ్యాప్త నిరసన
- పాల్గొననున్న 35 వేల మంది కార్మికులు
- హామీలు అమలు చేయాలని డిమాండ్



ఆర్టీసీలో జంగ్ సైరన్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు.

2

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

## 31 వరకు భారీ వర్షాలు..

హైదరాబాద్: ఈ నెల 29 నాటికి తూర్పు మధ్య, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పాడే అవకాశం ఉందని.. ఏపీ, యానాంలో దిగువ ట్రోపో ఆవరణంలో నైరుతి దిశగా గాలులు వీస్తున్నాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ క్రమంలో తెలంగాణలో రాగల ఐదురోజుల పాటు వర్షాలు కొనసాగే అవకాశాలున్నాయని పేర్కొంది. సోమవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. 27న భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని తెలిపింది. 28న ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం జిల్లాల్లో వానలు కురుస్తాయని పేర్కొంది. ఈ నెల 29, 30 తేదీల్లో పలుచోట్ల భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని చెప్పింది. ఈ మేరకు వాతావరణశాఖ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు కొనసాగుతున్న వరద

హైదరాబాద్ : ఎగువన కురుస్తున్న భారీ వర్షాలతో రాష్ట్రంలోని ప్రాజెక్ట్ జలకళను సంతరించుకుంటున్నాయి. తాజాగా శ్రీరాంసాగం ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద కొనసాగుతున్నది. ప్రాజెక్ట్‌లోకి 34,952 వేల క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. కాకతీయ కెనాల్ ద్వారా 3వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా ప్రస్తుత నీటి మట్టం1083.80 అడుగులు ఉంది. పూర్తి స్థాయి నీటి నిల్వ సామార్థ్యం 80.5 టీఎంసీలు. ప్రస్తుత నీటి నిల్వ సామర్థ్యం 55.97 టీఎంసీలు ఉన్నట్లు అధికారులు తెలిపారు.

## ప్రభుత్వ స్థలాలు పేదలకు దక్కాలి

హైదరాబాద్ : ప్రభుత్వ స్థలాలు పేదవాడికేద క్కాలని, బడాబాబులకు రిజిస్ట్రేషన్ చేస్తే సహించేది లేదని, తప్పు చేసిన అధికారులపై చర్యలు ఉంటాయని రెవెన్యూ, గృహనిర్మా ణం, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఎంసిఆర్‌హెచ్‌ఆర్డీ లో స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ ఉద్యోగులతో సమావేశమైన ఆయ న శాఖ పనితీరుపై సమీక్ష జరిపారు. దీంతోపాటు అధికారులతో ముఖాముఖీని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అనుకున్న లక్ష్యాన్ని సాధించేందు కు ఉద్యోగులు నిజాయితీ, అంకితభావంతో పని చేయాలని మం త్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కోరారు. రిజిస్ట్రేషన్ల కోసం వచ్చే ప్ర జలకు ఎలాంటి ఫిర్యాదులకు ఆస్కారం లేకుండా పారదర్శకంగా సేవలు అందించాలని ఆయన సూచించారు. అలాగే సబ్ రిజిస్ట్రా ర్ కార్యాలయాల అద్దెలు, విద్యుత్ ఛార్జీలు, అద్దె వాహనాల ఛా ర్జీలు తదితర మొదలైన వాటికి అవసరమైన బడ్జెట్ అవసరాలను త్వరలో క్లియర్ చేస్తామని ఆయన ఉద్యోగులకు హామీ ఇచ్చారు. రిజిస్ట్రేషన్ శాఖకు శాశ్వత ప్రభుత్వ భవనాల ఆవశ్యకతను మం త్రి ప్రస్తావిస్తూ,
త్రిముఖ వ్యూహాన్ని రూపొందిస్తున్నామని, దీని కింద అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలు రెండేళ్లలో ప్రభుత్వ భవనాల్లో పనిచేయడం ప్రారంభిస్తాయని మంత్రి చెప్పారు. ఇతర రాష్ట్రాల్లోని రిజిస్ట్రేషన్ శాఖల్లో ఉన్న మంచి విధానాలను మన రాష్ట్రంలో కూడా పాటించేలా అధ్యయనం చేయాలని అధికారులను మంత్రి పొంగులేటి ఆదేశించారు. ప్రజలకు పారదర్శకంగా సేవలను అందించేందుకు వీలుగా కొత్త టెక్నాలజీలను అవలంభించాల్సిన అవసరాన్ని ఆయన తెలియచేశారు. ప్రభుత్వ కార్యదర్శి, స్టాంపులు రిజిస్ట్రేషన్ల కమిషనర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి రిజిస్ట్రేషన్ శాఖ పనితీరు గురించి సంక్షిప్త వివరణ ఇచ్చారు. 2014లో రూ.2,746 కోట్లుగా ఉన్న రిజిస్ట్రేషన్ శాఖ ఆదాయం గతేడాది 14,588 కోట్లకు చేరుకుందని, మంత్రి మార్గదర్శకత్వంలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న ఉద్యోగుల బదిలీలు సజావుగా పూర్తయ్యాయని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రిజిస్ట్రేషన్, స్టాంపుల శాఖ వార్షిక నివేదికను మంత్రి విడుదల చేశారు.
కొందరు అధికారుల పనితీరు బాగాలేదని, అధికారుల పనితీరు మార్చుకోకపోతే ఎంతటి వారిపై అయినా చర్యలు తీసుకోక తప్పదన్నారు. అధికారులు మానవత్వంతో పనిచేయాలని, రెవెన్యూ వ్యవస్థకు మంచి పేరు తీసుకొచ్చేలా పని చేయాలని మంత్రి పొంగులేటి సూచించారు. తనకు ఎవరి మీద కోపం లేదని, ప్రభుత్వ పరిధిలోని అన్ని శాఖలను నిరంతరం పర్యవేక్షిస్తుంటానని, అధికారులను తలెత్తుకునేలా చేస్తానని మంత్రి పొంగులేటి చెప్పారు. ఇక అధికారుల పదోన్నతులు, బదిలీల విషయంలో ఎవరి ప్రమేయం అవసరం లేదని,రాజకీయ నాయకుల పైరవీలతో వచ్చినా వృథా ప్రయాసే అవుతుందని మంత్రి పొంగులేటి తెలిపారు. అన్నీ తానే చూసుకుంటానని, ఎవరైతే శాఖకు మంచి పేరు తీసుకొస్తారో వారిని గుర్తిస్తానని అధికారులకు మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు.

# అధికారులపై చర్యలేంటీ.... ?

కట్టడాల నిర్మాణం ప్రారంభిస్తారు. మరి హైడ్రా కూల్చుతున్న నిర్మాణాలు అక్రమం అయినప్పుడు దానికి నాటి అధికారులు ఎలా అనుమతి ఇచ్చారు? అక్రమ నిర్మాణాలకే అధికారులు పర్మిషన్స్ ఇస్తే వారిపై చర్యలేవి? అసలు ఆ ఊసే లేదేందుకు? సినీ సెలబ్రెటిల నుంచి బడా రియల్టర్ల వరకు ఏ ఒక్కరిని వదలడం లేదు హైడ్రా! హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ–హైడ్రా పేరిట అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది రేవంత్ సర్కార్. ప్రభుత్వ భూముల పరిరక్షణే లక్ష్యంగా.. ఆక్రమణల తొలగింపే ధ్యేయంగా హైడ్రా దూకుడు కనబరుస్తోంది. ప్రభుత్వ భూములు, చెరువులు, పార్కులు, లే అవుట్లలో సామాజిక అవసరాల కోసం కేటాయించిన స్థలాలు, పరిశ్రమల శాఖకు చెందిన స్థలాల్లో ఆక్రమణలపై హైడ్రా ఉక్కుపాదం మోపుతోంది. అక్రమ నిర్మాణాలను బుల్డోజర్లతో కూల్చేస్తోంది.ఆక్రమణలకు గురైన చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములను హైడ్రా ద్వారా తిరిగి స్వాధీనం చేసుకుంటోంది. అయితే ఇక్కడ గుమనించాల్సిన విషయం ఒకటి ఉంది. ఈ అక్రమకట్టడాలకు నాడు అనుమతులు ఇచ్చింది కూడా ప్రభుత్వాలే! ఒక ఇంటి నిర్మానం చేపట్టాలంటే దానికి ఎన్నో పర్మిషన్స్ తీసుకోవాల్సి ఉంటుంది. హైదరాబాద్‌లో భవనం కట్టాలంటే జీహెచ్ఎంసీని ఆశ్రయించాల్సిందే! దానికి ఆన్‌లైన్ పోర్టల్ కూడా అందుబాటులో ఉంది. అప్లికేషన్ సబ్మిట్ చేసుకున్న తర్వాత అనేక డాక్యూమెంట్లను సమర్పించాల్సి ఉంటుంది. ఈ పత్రాలన్ని వ్యాలిడ్‌గా ఉండాల్సిందే!డాక్యుమెంట్స్ అన్ని కరెక్ట్‌గా ఉన్నాయో లేదో అధికారులే చెక్ చేయాలి. ఆ తర్వాత టెక్నికల్ ఆఫీసర్ బిల్డింగ్ సైట్‌ను విజిట్ చేస్తారు. అప్పుడు అప్లికెంట్ సబ్మిట్ చేసిన డాక్యుమెంట్స్‌లో అన్ని నిజాలు ఉన్నాయో లేదో తెలుస్తుంది. ఆ తర్వాతే పర్మిషన్ ఇవ్వాలో లేదో అధికారులు ఓ నిర్ధారణకు వస్తారు. ఇదంతా బిల్డింగ్ నిర్మాణం కోసం అప్లై చేసిన ఏడు రోజుల్లో జరుగుతుందిఅన్ని కరెక్ట్‌గా ఉంటేనే అధికారులు పర్మిషన్ ఇవ్వాల్సి ఉంటుంది. ఇక ఇప్పుడు హైడ్రా కూల్చుతున్న నిర్మాణాలకు నాటి అధికారులే పర్మిషన్స్ ఇచ్చారన్న వాదన గట్టిగా వినిపిస్తోంది. వారిపై చర్యలు తీసుకోవాలన్న డిమాండ్ బలంగా వినిపిస్తోంది. పర్మిషన్ ఇచ్చిన తర్వాత చాలా డబ్బు ఖర్చు పెట్టి బిల్డింగ్‌లు కడతారు యజమానులు. ఇప్పుడు అక్రమ నిర్మాణమంటూ కూల్చుతే ఆ డబ్బంతా వృధా అయినట్టే కదా! మరి సదరు వ్యక్తికి నష్టపరిహారం ఎవరు ఇస్తారు? నాడు పర్మిషన్లు ఇచ్చిన ఆఫీసర్‌లు ఇస్తారా? లేదా ఇప్పుడు కూల్చుతున్న అధికారులు ఇస్తారా?టేబుల్ కింద చెయ్యి పెట్టే ఆఫీసర్లు ప్రభుత్వ కార్యలయాల్లో ఎక్కువగా కనిపిస్తారన్నది జగమెరిగిన సత్యమే. బిల్డింగ్ నిర్మాణం కోసం అప్లై చేసుకున్న యజమానికి పలుకుబడి ఉంటే ఎంత దూరానికైనా వెళ్తారు. ఆఫీసర్లను తమ చెప్పుచేతుల్లో పెట్టుకుంటారు. అయితే ప్రభుత్వం మారగానే అన్ని మారిపోతాయి. అక్రమాలు బయటపడతాయి. అయితే ఇలా బయటపడే అక్రమాలన్ని అధికార పార్టీకి ప్రత్యర్థిగా ఉన్న పార్టీలకు చెందిన వ్యక్తులవే ఉంటున్నయన్న వాదన ఉంది. ఇప్పుడు కాంగ్రెస్ తీసుకొచ్చిన హైడ్రా గురించి బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ఇవే ఆరోపణలు చేస్తున్నాయి.ఒక శాఖ అనుమతి ఇస్తే మరొక శాఖ కూల్చివేస్తుందా? రెండు ప్రభుత్వ శాఖలే కదా? మరి అనుమతిచ్చిన ప్రభుత్వ శాఖపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదు. సంబంధిత ఆఫీసర్లు ఎందుకు అనుమతిచ్చారు? అసలు బఫర్ జోన్‌లో భూముల అమ్మకానికి, కొనుగోళ్లకు, ఇళ్ల నిర్మాణానికి పర్మిషన్స్ ఎవరు ఇచ్చారో తేలాలి కదా. లేఔట్ వేసేందుకు పర్మిషన్ ఇచ్చిందెవరు ? బఫర్ జోన్లు, చెరువులు అని తెలిసి కూడా నిర్మాణాలకు పర్మిషన్లు ఎందుకు ఇచ్చినట్టు? ఇలా ఎన్నో ఎన్నెన్నో ప్రశ్నలు హైడ్రా ఎపిసోడ్‌లో ఓ వర్గం నుంచి వినిపిస్తున్నాయి!

## అంతా పక్కా ప్లాన్‌తో

నేలమట్టం చేసేందుకు హైడ్రా శని, ఆదివారాలను వినియోగించుకుంటోంది. కూల్చివేతల సమాచారాన్ని బయటకు వెళ్లకుండా అత్యంత జాగ్రత్త పాటిస్తున్నారు. సమాచారం బయటకు లీక్ అయితే.. తాము అనుకున్న పని చేయలేకపోతామని.. ఇబ్బందులు ఎదురవుతాయని హైడ్రా జాగ్రత్తలు తీసుకుంటోంది.కూల్చివేతలపై సమాచారం ఎవరికీ తెలియకుండా హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ జాగ్రత్త పడుతున్నారు. కూల్చివేతలకు సంబంధించిన సమాచారం లీకైతే.. బాధ్యులను సస్పెండ్ చేస్తామని రంగనాథ్ వార్నింగ్ ఇచ్చారు. దీంతో హైడ్రా టీమ్ నోరు మెదపడానికి కూడా భయపడుతున్నారు. ఎవరికీ అనుమానం రాకుండా.. హైడ్రా సిబ్బంది మఫ్టీలో వెళ్లి భవనాలు, కట్టడాలను పరిశీలించి.. అనంతరం రంగనాథ్‌తో చర్చించి ప్లాన్ అమలు చేస్తున్నారు. ముందు రోజు రాత్రే సిబ్బందిని, యంత్రాలను సిద్ధం చేసి... తెల్లారి ఉదయమే ఏ కట్టడం కూల్చాలో సమాచారం ఇస్తున్నారు. దీంతో సమాచారం లీక్ కావడం లేదు.గతంలో అక్రమ కట్టడాలు ఉంటే.. బల్దియా, హెచ్ఎండీఏ అధికారులు పాక్షికంగా కూల్చడం, స్లాబులకు రంధ్రాలు చేయడంతో సరిపుచ్చేవారు. బల్దియా పరిధిలో ఆక్రమణల తొలగింపు, ఇతరాల కోసం గత ప్రభుత్వ హయాంలో 500 మందితో ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ ఏజెన్సీ (ఈవీడీఎంఏ)ని ఏర్పాటు చేశారు. దీని బాధ్యతలను ఐపీఎస్ అధికారికి అప్పగించారు. ఈ సంస్థ అక్రమాలకు ఆలవాలంగా మారిందన్న ఆరోపణలొచ్చాయి. ప్రస్తుతం ఈవీడీఎంఏను కూడా హైడ్రాలో విలీనం చేశారు. ఇప్పటి హైడ్రా మాత్రం మొత్తం భవనాలను నేలమట్టం చేస్తోంది.

# త్వరలో అన్ని వర్సిటీలకు వీసీల నియమాకం : సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ఆగస్టు 26: ద్రౌపది స్వయంవరం సమయంలో అర్జునుడి లక్ష్యం చేప కన్నుపై కేంద్రీకృతమైనట్లే సివిల్స్‌లో ఎంపిక కావడమనే ఏకైక లక్ష్యమే మీకు ఉండాలని తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన వారిని ఉద్దేశించి సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కుటుంబ, ఆర్థిక, ఇతర సమస్యలను పట్టించుకోవద్దని సూచించారు. తెలంగాణ నుంచి సివిల్స్ మెయిన్స్‌కు అర్హత సాధించిన 135 మందికి రాజీవ్ సివిల్స్ అభయ హస్తం కింద రూ.లక్ష చొప్పున ఆర్థిక సాయం అందించే కార్యక్రమం సచివాలయంలో సోమవారం సాయంత్రం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రస్తుతం సివిల్స్ ప్రిలిమ్స్ పూర్తి చేసిన వారంతా మెయిన్స్‌కు, ఆ తర్వాత ఇంటర్వ్యూకు అర్హత సాధించాలని, అంతిమంగా సివిల్స్‌కు ఎంపిక కావాలని ఆకాంక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో ముందున్నా సివిల్స్ సాధనలో మనకంటే ఎంతో వెనుకబడిన బిహార్, రాజస్థాన్‌లతో పోల్చితే వెనుకబడి ఉన్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం మెయిన్స్‌కు అర్హత సాధించిన వారికి రూ.లక్ష సాయం అందించామని, మెయిన్స్‌లో ఉత్తీర్ణులై ఇంటర్వ్యూకు అర్హత సాధిస్తే మరో రూ.లక్ష అందిస్తామని వెల్లడించారు. సివిల్స్ ప్రిలిమ్స్‌లో అర్హత సాధించిన వారు, మెయిన్స్, ఇంటర్వ్యూ.. ఎంపిక వరకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా తనకు, మంత్రులకు తెలియజేయాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో సివిల్స్‌లో ఎంపికై రాష్ట్ర ప్రతిష్టను పెంచాలని రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు.
పది, పదిహేను రోజుల్లోనే రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీలకు వైస్ ఛాన్సలర్లు, ప్రొఫెసర్లు, అసిస్టెంట్, అసోసియేట్ ప్రొఫెసర్ల నియామకం చేపడతామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.
మన విద్య సర్టిఫికెట్లకే పరిమితమవుతోందని, వేలాది మంది ఇంజినీరింగ్ విద్య పూర్తి చేసినా కంపెనీలకు అవసరమైన నైపుణ్యాలకు వారిలో ఉండడం లేదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు కంపెనీలకు అవసరమైన నైపుణ్యం ఉన్న వారు లభించక సంస్థలు కూడా ఇబ్బందులు పడుతున్నాయని తెలిపారు. ఈ సమస్య పరిష్కారానికి, నిరుద్యోగ సమస్య నిర్మూలనకు యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ప్రారంభించి దానికి పారిశ్రామిక వేత్తలు ఆనంద్ మహీంద్రా, శ్రీనివాసరాజులను ఛైర్మన్, వైస్ ఛైర్మన్‌లుగా నియమించామని తెలిపారు. మార్కెట్ అవసరాలకు తగినట్లుగా నిపుణులను తయారు చేసేందుకు వీలుగా ఆ యూనివర్సిటీలో సిలబస్, శిక్షణ, నిర్వహణకు నిధుల సమీకరణ అంతా ఛైర్మన్, వైస్ ఛైర్మన్, బోర్డు సభ్యులే చూసుకుం టారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం ఫెసిలిటేటర్‌గా ఉంటుందని స్పష్టం చేశారు. స్కిల్ యూనివర్సిటీలో అన్ని సర్టిఫికెట్, డిప్లమో కోర్సులు ఉంటాయని తెలిపారు. ఈ విద్యా సంవత్సరం వృథా కాకుండా 2 వేల మందికి శిక్షణ ప్రారంభిస్తున్నామని, వచ్చే ఏడాది నుంచి 20 వేల మందికి యూనివర్సిటీ శిక్షణ ఇస్తుందని చెప్పారు.

## ఆర్టీసీలో జంగ్ సైరన్

హైదరాబాద్, ఆగస్టు 26 : ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలుచేయాలని ఆర్టీసీ కార్మికులు జంగ్ సైరన్ మోగించారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపేందుకు సిద్ధమయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 95 డిపోల పరిధిలో దాదాపు 35వేల మంది కార్మికులు కార్యక్రమంలో పాల్గొననున్నట్టు ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ చైర్మన్ థామస్‌రెడ్డి, కన్వీనర్ మౌలానా, కో కన్వీనర్ యాదయ్య వెల్లడించారు. ఆర్టీసీ జేఏసీ పిలుపుమేరకు ఎంజీబీఎస్ గౌలిగూడ బస్‌స్టేషన్‌లో ఉదయం 7 నుంచి 9గంటల వరకు, 10 నుంచి 11:30 గంటల వరకు తార్నాక దవాఖానలో, మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు సికింద్రాబాద్ పికెట్‌లో నిర్వహించే కార్యక్రమంలో జేఏసీ ప్రతినిధులు పాల్గొననున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికుల డిమాండ్లతో కూడిన కరపత్రాలను పంపిణీ చేస్తామని చెప్పారు. ప్రయాణికులకు ఇబ్బందులు తలెత్తకుండా నిరసన కార్యక్రమం చేపట్టి సమస్యలను పరిష్కరించుకోనున్నట్టు స్పష్టంచేశారు. 3 వేల కొత్త నియామకాలు చేపడుతామని మూడు మాసాలుగా ఊదరగొడుతున్నా ఇప్పటికీ చర్యలు తీసుకోలేదని, వెంటనే నియామకాల నోటిఫికేషన్ ప్రకటించాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని ఎస్‌డబ్ల్యూయూ ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొమిరెల్లి రాజిరెడ్డి, ప్రచార కార్యదర్శి కొవ్వూరు యాదయ్య డిమాండ్ చేశారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# ఆస్పత్రిలో పూర్తిస్థాయి వైద్యులను నియమించి సౌకర్యాలు కల్పించాలి

**అక్షర విజేత, మోర్తాడ్** : మోర్తాడ్ సి.హెచ్. సి ప్రభుత్వ ఆసుపత్రిలో పూర్తిస్థాయి లో వైద్యులను నియమించి, ప్రభుత్వ ఆసుపత్రిలోనే గతంలో మాదిరిగా ప్రసవాలు జరిగేలా, 24 గంటలు రోగులకువైద్య సేవలు అందించేలా జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవ తీసుకొని ధర్మ సమాజ్ పార్టీ మండల అధ్యక్షులు ఉమేష్ కోరారు. సోమవారం ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు మోర్తాడ్ లోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, వైద్య చికిత్స అందించే వైద్యుల గదులను, గర్భిణీ స్త్రీలు వస్తే చికిత్సలు చేసే గదులను, రక్త పరీక్ష నిర్వహించే గదులను, ఓ.పి. చూసే ప్రాంతాలను, ఆస్పత్రి ఆవరణ ను ధర్మ సమాజ పార్టీ నాయకులు పరిశీలించారు. అంతేకాకుండా రోగులను కలిసి ఆస్పత్రిలో రోగులకు చికిత్సలు ఎలా చేస్తున్నారని, జ్వరాలకు గురైన వారిని సైతం చికిత్సలు ఎలా అందిస్తున్నారని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు అడిగి కాంట్రాక్ట్ పద్ధతిలో రోగులకు భోజనం సరిగా అందించడం లేదని, వెంటనే కాంట్రాక్టు పద్ధతిలో రోగులకు భోజనం అందించే విధానాన్ని రద్దుచేసి, ఆస్పత్రిలోనే ఒక గదిలో వంట చేసే మనిషిని పెట్టి సరియైన పౌష్టికాహారం రోగులకు అందించాలని ధర్మ సమాజ్ పార్టీ నాయకులు ప్రభుత్వాన్ని, జిల్లా కలెక్టర్ ను, జిల్లా సూపర్డెంట్ ను పత్రిక ముఖంగా కోరారు. ధర్మ సమాజ్ నాయకులు ఆస్పత్రి సందర్శనకు వెళ్లిన సమయంలో ఏ ఒక్క డాక్టర్ లేకపోవడం, సిబ్బంది భోజనానికి డాక్టర్లు వెళ్లారని చెప్పడం పలు అనుమానాలకు తావిస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నంత అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, ఎంతో విశాలమైన ప్రశాంతానికి నిలయంగా ఉన్న మోర్తాడ్ ప్రభుత్వ ఆసుపత్రి లో అన్ని సౌకర్యాలు కల్పించి, వైద్యులను నియమించి, ప్రసవాలు మోర్తాడ్ ప్రభుత్వ ఆసుపత్రిలోనే జరిగేలా చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధికి కృషి చేయాలని ధర్మ సమాజ్ నాయకులు కోరారు.



# రోడ్డు ప్రమాదంలో మరణించిన వీరేశం భౌతిక ఘాయానికి నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు

**అక్షర విజేత, కొమురవెల్లి:** సిద్దిపేట జిల్లాలోని కొమురవెల్లి కమాన్ వద్ద రోడ్డు ప్రమాదంలో ఆదివారం రోజున మరణించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు గురువాన్నపేట గ్రామానికి చెందిన అందే వీరేశం యొక్క భౌతికఘాయం పైన సోమవారం రోజు కాంగ్రెస్ పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కొమురవెల్లి మండల పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ ప్రధాన కార్యదర్శి సనాధి భాస్కర్, నివాళులర్పించిన వారిలో ఉపాధ్యక్షుడు కాయిత శ్రీనాథ్ రెడ్డి, కార్యదర్శి కనకయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జంగని రవి, గురువన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు బ్రాహ్మణపల్లి, చంద్రం, సార్ల లింగం, ముత్యం అంజయ్య, అయినాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లం బాలయ్య, రసులాబాద్ గ్రామ శాఖ అధ్యక్షులు జనగాం శ్రీకాంత్, మర్రిముస్త్యాల గ్రామ శాఖ అధ్యక్షులు తురాయి నవీన్, బుడిగే అశోక్, పుట్ట రమేష్, ప్రవీణ్ బిక్షపతి, చేర్యాల పట్టణ ప్రధానకార్యదర్శి, దాసరి శ్రీకాంత్, మామిడాల నాగరాజు, ఏర్పులా రాజు, ఉప్పల వంశీ కృష్ణ, స్వామీ, నరసింహులు,మండలంలోని పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.




# జిల్లాలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

**శ్రీకృష్ణ ఆలయాల్లో భక్తుల ప్రత్యేక పూజలు**

**చిన్నికృష్ణులు గోపికల వేషధారణలో ఆకట్టుకున్న చిన్నారులు.**

**అక్షర విజేత, నిజామాబాద్ సిటి** : జిల్లాలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కృష్ణుడు, గోపికల వేషధారణలతో చిన్నారులు అలరించారు. చిన్ని కృష్ణులు గోపికల వేషధారణలో ఆకట్టుకున్నారు. పలుచోట్ల యువకులు ఉట్టి కొట్టి సంబరాలు జరుపుకున్నారు. శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు నగరంలో భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. శ్రీకృష్ణునికి ఇష్టమైన పిండిపదార్థాలను నైవేద్యంగా సమర్పించారు. తమ ఇళ్లలో చిన్నారులను కృష్ణుడిగా గోపికలుగా వేషధారణతో అలంకరించి మురిసిపోయారు. చిన్నారులు నృత్యం చేస్తూ ఉంటే సంతోషించారు. శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకలు కృష్ణుని ఆలయాల్లో వైభవంగా నిర్వహించారు. పంచామృత అభిషేకాలు, విష్ణుసహస్రనామాల పారాయణం,తులసి అష్టోత్తర పూజలు, ఉయ్యాల సేవ భజనలు నిర్వహించారు. నగరంలోని శివాజీ నగర్ వద్ద గల శ్రీకృష్ణ ఆలయంలో ఉదయము ధ్వజారోహణము శ్రీమద్భాగవద్గీత పారాయణం, ఉపనిషత్తు పారాయణం, విష్ణు సహస్రనామాలతో సామూహిక లక్ష తులసి దళ, పుష్పార్చన నిర్వహించారు. 1000 పుష్పముల ప్యాకెట్లు పూజా సామాగ్రి కమిటీ ద్వారా అందజేసి తమ భక్తిని చాటారు. ఈసందర్భంగా తల్లిదండ్రులు చిన్నారులను కృష్ణుడు గోపికల వేషధారణతో అలంకరించారు. ఉట్టి కొట్టడం, శ్రీకృష్ణుడు గోపికల సందడి నెలకొంది. సాయంత్రం ఉయ్యాల సేవ ఏర్పాటు చేశారు. శ్రీకృష్ణ గోపికల వేషధారణలో అలరించిన చిన్నారులకు బహుమతులు అందజేశారు. శ్రీ రామకృష్ణ విద్యానికేతన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. శ్రీకృష్ణ జననం పై ప్రవచనం గోపాల విట్టల్ పంతులు వివరించారు. శ్రీకృష్ణ జననం ఊయాల సేవ కార్యక్రమం, భజన కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని మురళి కృష్ణ ఆలయం లో శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా విశేష పూజలు నిర్వహించారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా చిన్నారుల వేషధారణ ఆకట్టుకుంది. మన పండుగలు సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని పండుగల ప్రాధా న్యతద్వారా చిన్నారులు ఎన్నో విషయాలు తెలుసుకుంటారని ప్రముఖపండితులు, మధుసూదన్ జోషి పేర్కొన్నారు.



# కూలిన ప్రాథమిక పాఠశాల ప్రహరీ గోడ

**. . . విద్యార్థులకు తప్పిన పెను ప్రమాదం**

**అక్షర విజేత, మోర్తాడ్** : బాల్కొండ నియోజకవర్గం వేల్పూర్ మండలంలోని అమ్మినాపూర్ గ్రామంలో సోమవారం ఉదయం జిల్లా ప్రాథమిక ప్రభుత్వపాఠశాల ప్రహరీ గోడ కూలిపోయింది. సోమవారం శ్రీకృష్ణా జన్మాష్టమిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో, విద్యార్థులకు పెను ప్రమాదం తప్పిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు.



# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఎమ్మెల్యే ధన్ పాల్



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి:** నగరంలోని దుబ్బ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మాష్టమి వేడుకల్లో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొన్నారు. ఆలయంలో, గోమాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకృష్ణుడిని, శ్రీరాముడిని కొలిస్తే ఎనలేని ఆశీస్సులు లభిస్తాయన్నారు. గోవధను అరికట్టేందుకు ప్రత్యేక చట్టాలున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించకపోవడం దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో దుబ్బ యాదవ సంఘం అధ్యక్షుడు బరకం నారాయణ ,స్థానిక కార్పొరేటర్ పంచ రెడ్డి ప్రవళిక శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు భక్తవత్సలం నాయుడుతో పాటు నాగారం యాదవ సంఘం అధ్యక్షుడు దినేశ్ యాదవ్ , కార్పొరేటర్ సాయి వర్ధన్ పాల్గొన్నారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



**అక్షర విజేత, మాక్లూర్** : శ్రీకృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకుని సోమవారం ఆలయాలు కిటకిటలాడాయి. ఉదయం నుంచే భక్తుల రద్దీ కనిపించింది.వైష్ణవాలయాలను అందంగా ముస్తాబుచేసి విద్యుత్ దీపాలను అలంకరించారు.ముఖ్యంగా శ్రీకృష్ణుని ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.అభిషేకాలు,అర్చనల అనంతరం కృష్ణుని జన్మదినం విశిష్టతను వేదపండితులు వివరించారు. మాక్లూర్, బొర్గం,ముత్యంపల్లి,మదన్ పల్లి,మామిడిపల్లి,గ్రామాలలో ఈవేడుకలు ఘనంగా నిర్వహించారు. గొట్టుముక్కల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమంలో పిల్లలు,పెద్దలు ఆనందంగా పాల్గొన్నారు.అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేకల ఒడ్డెన్న,మోతే చిన్న రాజేశ్వర్,కందూరి సంజీవ్,మానక గంగారెడ్డి,మోహన్,గంగారెడ్డి,భూమన్న,రెడ్డి,నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరం పై టాస్క్ పోర్స్ దాడులు

**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి** :పేకాట స్థావరంపై టాస్క్ పోర్స్ పోలిసులు దాడి చేసి వారి వద్ద నుంచి రూ. 44,980 రూపాయాలు, సెల్ పోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిజామాబాద్ పోలిస్ కమీషనర్ కల్మేశ్వర్ కు వచ్చిన విశ్వసనీయ సమాచారం మేరకు ఆయన అదేశాలతో వేల్పూర్ మండల కేంద్రంలో టాస్క్ పోర్స్ పోలిస్ లు దాడి చేశారు. టాస్క్ పోర్స్ ఎసిపి విష్ణుమూర్తి అద్వర్యంలో అదివారం రాత్రి వేల్పూర్ లోని పేకాట స్థావరం పై దాడి చేసి ఐదుగురిని పట్టుకున్నారు. ఈ మేరకు వేల్పూర్ పోలిస్ స్టేషన్ లో ఐదుగరిపై కేసు నమోదు చేశారు.



అక్షర విజేత

## పురుగుల మందు తాగి ఆత్మహత్య



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నగరంలోని లలితానగర్ కు చెందిన కొత్వాల్ రామ్ గోపాల్ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. కుటంబ సమస్యల కారణంగా మానసిక ఒత్తిడికి గురైన రామ్ గోపాల్ ఈ నెల 21న పురుగల మందు తాగి ఇంటికి వచ్చాడు. తాను పురుగుల మందుతాగానని కొడుకుకు తెలుపగా అతడు వెంటనే జనరల్ దవాఖానకు తరలించగా చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున కన్నుమూశాడు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఐదో టౌన్ ఎస్సై వెంకట్రావు తెలిపారు

## ఎస్సైని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు




**అక్షర విజేత, మాక్లూర్ :** మాక్లూర్ పోలీస్టేషన్ నూతన ఎస్సై గా బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్ ని కాంగ్రెస్ నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మండల అధ్యక్షుడు రవి ప్రకాష్ ఆధ్వర్యంలో నాయకులు ఎస్సైని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జైల్ సింగ్,పీర్సింగ్,భరత్, విఠల్,చిన్నయ్య,దేవన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ గ్రామంలో మండల ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తెలంగాణ ఉద్యమకారుల సంఘం నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమించిన, ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మోర్తాడ్ మండల ఉద్యమకారుల సంఘం నాయకులు కోరారు. సమావేశంలో అధ్యక్షులు దశరథ్, ఏం. గంగాధర్, మండల ప్రధాన కార్యదర్శి డి. బాబురావు, సలహాదారులు మల్లూరి రాజారాం. తదితరులు పాల్గొన్నారు.

## 28న ఉచిత మెగా వైద్య శిబిరం

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ మండలం తూర్పుపల్లి కమ్యూనిటీ హాల్ లో ఈనెల 28న లయన్స్ క్లబ్ ఆఫ్ దేవరకొండ ఆధ్వర్యంలో అంకూరి అరుణ నరసింహ ఆర్థిక సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వస్కుల సత్యనారాయణ తెలిపారు. హైదరాబాద్ నుంచి ప్రముఖ వైద్య నిపుణులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు అన్ని రకాల వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి



**అక్షర విజేత, మోర్తాడ్ :** మోర్తాడ్ మండలంలోని పాలెం గ్రామానికి చెందిన మైనార్టీ కాంగ్రెస్ నాయకులు రహీం కుటుంబాన్ని బాల్కొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పరామర్శించారు. మెండోరా మండల కేంద్రానికి చెందిన మధు మేస్త్రి కూతురు నిత్యశ్రీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కుటుంబ సభ్యులను సందర్శించి పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన పటేల్ లింగయ్య అత్త ఏర్రక్కఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని వారి కుటుంబంలో సభ్యులను సందర్శించి పరామర్శించి ప్రగాడ సంతాపాన్ని తెలియజేశారు. బాల్కొండ మండల కేంద్రంలో చెందిన మాజీ సర్పంచ్ కాల శ్రీనివాస్ ఇటీవలే గుండెపోటుతో మరణించిన విషయాన్ని తెలుసుకొని సందర్శించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాడ సానుభూతిని తెలియజేసి, ఆయా గ్రామాల బాధిత కుటుంబ సభ్యులకు బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి మనోధైర్యం అందజేశారు. ఈ పరమార్శ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి హై స్కూల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

**అక్షర విజేత నర్సంపేట** నర్సంపేట పట్టణంలోని మల్లంపల్లి రోడ్డు లో గల గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరుపుకున్నారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్తెలిపారు. ఈ వేడుకలలో సుమారుగా 150 మంది విద్యార్థిని,విద్యార్థులు శ్రీకృష్ణుడు మరియు గోపికల వేషధారణలో వచ్చారని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ గోపికల వేషధారణలో ఉన్న విద్యార్థులు నృత్యాలతో అందరిని అలరించారు. అదేవిధంగా విద్యార్థిని విద్యార్థులు ఉట్టికొట్టే కార్యక్రమంలో పాల్గొని సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్, రాధా, పూర్ణచందర్, రాజు, మహేష్, అజయ్, వీరన్న, రాజ గౌడు, శ్రీలత, లత, చందన, రజిత మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విద్యార్థులను ఆశీర్వదించారు.



## మత్తడి మైసమ్మ దేవాలయం భూమి ఆక్రమణకు గురైతే సహించం

### మండల అధ్యక్షుడు మధు యాదవ్

**అక్షర విజేత గజ్వేల్ :** మత్తడి మైసమ్మ దేవాలయం భూమి ఆక్రమణకు గురైతే సహించేది లేదని బీజేవైఎం మర్కుక్ మండల అధ్యక్షుడు పంజా మధు యాదవ్ అన్నారు. సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం కర్కపట్ల గ్రామంలో బిజెపి నాయకులు కె,మహేందర్ సిహెచ్ మహేష్, పి మహేందర్, పంజా మధు యాదవ్ మాట్లాడుతూ కరుకపట్ల గ్రామంలో మత్తడి మైసమ్మ దేవాలయం దాదాపు రెండు ఎకరాల భూమి ఉండేదని ఇక్కడ ప్రైవేట్ కంపెనీలు రావడంతో రోడ్డు విస్తరణలో కొంత భూమి కోల్పోగా , ఉన్న కాస్త భూమిలో ప్రైవేట్ కంపెనీ వారు కంపెనీ షెడ్డు నిర్మించే ప్రయత్నం చేస్తున్నారని, కొద్ది రోజుల క్రితం గ్రామస్తులమందరం కలిసి ఆ నిర్మాణాన్ని నిలిపివేయడం జరిగిందని, దయచేసి అధికారులు నాయకులు మత్తడి మైసమ్మ దేవాలయం భూమి అన్యాక్రాంతకం కాకుండా అధికారులు నాయకులు చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సాయి చారి, నరసింహారావు, వీర చారి తదితరులు పాల్గొన్నారు.



# లారీ అసోసియేషన్ ఎన్నికలకు సర్వం సిద్ధం

### సభ్యులందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

**అక్షరవిజేత కోదాడ.** నేడు జరగబోయే ది కోదాడ లారీ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నికకు సర్వం సిద్ధమైంది. మంగళవారం కోదాడ పట్టణంలోని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు ఎన్నికల కమిటీ సభ్యులు తెలిపారు. ఎన్నికల్లో ప్రధానంగా రెండు ప్యానల్ లు పోటీ చేయగా 2024-2026 సంవత్సరాలకు గాను పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి, సహాయ కార్యదర్శి, కోశాధికారి పదవులకు ఎన్నికల నిర్వహించనున్నట్లు తెలిపారు. అసోసియేషన్ లో మొత్తం 396 మంది ఓటర్లు ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రశాంతమైన వాతావరణంలో తప్పనిసరిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఎన్నికల అధికారిగా విశ్రాంత ఉపాధ్యాయుడు పందిరి.రఘువర ప్రసాద్ వ్యవహరించనున్నారు.ఎంతో ప్రాముఖ్యత కలిగిన కోదాడ లారీ అసోసియేషన్ ఇటీవల 50 వసంతాల స్వర్ణోత్సవ వేడుకలను జరుపుకున్నామని సభ్యులందరూ నేడు జరగబోవు ఎన్నికలకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ సభ్యులు పైడిమర్రి వెంకటనారాయణ ఆవుల రామారావు పెద్ది అంజయ్య ఓరుగంటి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు



## కొమురవెల్లి మల్లన్న సన్నిధిలో శ్రీకృష్ణ జన్మాష్టమి



అక్షర విజేత, కొమురవెల్లి: శ్రీ మల్లికార్జున స్వామి వారి దేవాలయం కొమురవెల్లి నందు శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా సోమవారం రోజున దేవాలయం వద్ద ఉట్టి కొట్టుట శ్రీ మల్లికార్జున స్వామి వారి ఉత్సవ మూర్తులు పురవీధుల గుండా ఊరేగింపు మధ్యాహ్నం రెండు గంటలకు స్వామివారికి దేవాలయ ఒగ్గు పూజారిలచే పెద్దపట్నం 4 గంటల 30 నిమిషముల వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వాహణాధికారి బాలాజీ, ఎఈఒ బుద్ధి శ్రీనివాస్ పర్యవేక్షకులు సురేందర్, శ్రీరాములు, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు, దేవాలయ ఒగ్గు పూజారులు, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది, గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పొంగుతున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం

**పలు సమస్యల పరిష్కార ని కి దిశగా అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం నియోజకవర్గం మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడ,మెయిన్ రోడ్డు నందు పొంగుతున్న డ్రైనేజ్ సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు చేపట్టాల్సిందిగా అలాగే మెయిన్ రోడ్డు వెడల్పు పనులను చేపట్టాలని, సత్యసాయి నగర్, మిథిలా నగర్ కాలనీలను వరద నీటి సమస్య నుండి శాశ్విత పరిష్కారం దిశగా ఔట్లెట్ కు సంబంధించి పరిష్కారం కొరకు యస్.యన్.డి.పి అధికారులు మరియు నగరపాలక సంస్థ అధికారులతో కలిసి సందర్శించి తగు





చర్యలు వెంటనే చేపట్టాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించిన. మాజీ మంత్రి వర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి, మీర్ పెట్ మునిసిపల్ కార్పోరేషన్ మేయర్ దుర్గా దీప్ లాల్, చౌహాన్,డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి,ఫ్లోర్ లీడర్ శ్రీ అర్కల భూపాల్ రెడ్డి,కార్పోరేటర్లు సిద్దాల లావణ్య, బొక్క రాజేందర్ రెడ్డి, రేఖా లక్ష్మణ్ ముదిరాజ్, సురేఖా రమేష్,సిద్దాల పద్మ అంజయ్య,కాంటేస్టేడ్ కార్పోరేటర్లు, బి.ఆర్.యస్ పార్టీ ముఖ్య నాయకులు,వర్కింగ్ ప్రెసిడెంట్ దిండు భూపేష గౌడ్, నాయకులు ప్రభాకర్ రెడ్డి మరియు నగరపాలక సంస్థ అధికారులు కమీషనర్ జ్ఞానేశ్వర్,డి.ఈ.ఈ శ్రీ వెంకన్న, ఏ.ఈ.ఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.




# మా చెరువు కనబడట్లేదు

**కబ్జా కోరల్లో తుమ్మల చెరువు అందెల శ్రీరాములు యాదవ్**

**హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలి కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునేది లేదు**

**అందెల శ్రీరాములు యాదవ్**

**8 ఎకరాల చెరువు రాత్రికి రాత్రి మాయం -**

**అందిన శ్రీరాములు యాదవ్**

**పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ లో**

**కంప్లైంట్ దాఖలు చేసిన శ్రీరాములు అందెల**

**అక్షర విజేత మహేశ్వరం**హైడ్రాను తెలంగాణ వ్యాప్తంగా అమలు చేయాలి కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు - శ్రీరాములు అందెల,మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ మున్సిపాలిటీ సర్దార్ నగర్ కి చెందినటువంటి 8 ఎకరాల తుమ్మల చెరువు రాత్రికి రాత్రి మాయం చేశారని రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్, తుక్కుగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్,ఆధ్వర్యంలో పహాడి షరీఫ్ పోలీస్ స్టేషన్లో మున్సిపాలిటీ చైర్మన్ కాంటికర్ మధుమోహన్ తో కలిసి కంప్లైంట్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా శ్రీరాములు,మాట్లాడుతూ నియోజకవర్గంలో అనేక చెరువులు కబ్జాకు గురవుతున్నాయని, దాదాపుగా 15 సంవత్సరాల నుండి ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి అండ దండలతో బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్, జల్పల్లి మున్సిపాలిటీలలో వారి అనుచరులు చెరువులను విచ్చలవిడిగా కబ్జాలు చేశారని, వీటిపై మా పార్టీ వాళ్లు పలుమార్లు ఎమ్మార్వో



లకు, కమిషనర్లకు కలెక్టర్లకు, ఇరిగేషన్ డిపార్ట్మెంట్ వారికి కంప్లైంట్ ఇచ్చిన వాటిపై ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా మళ్లీ ఇదే పరిస్థితి పునరావృతం అవుతున్నాయి దీనికి నిదర్శనమే 8 ఎకరాల తుమ్మలచెరువు రాత్రికి రాత్రి మాయమైపోవడం. గతంలో ఈ నియోజకవర్గానికి సంబంధంలేని వ్యక్తి చేతుల్లో ఈ ప్రాంతం చాలా నష్టపోయింది మళ్లీ ఇప్పుడు ఈ నియోజకవర్గానికి ఎటువంటి సంబంధం లేని వ్యక్తి భూసేకరణ ఇన్చార్జిగా, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జిగా ఉన్నారు మళ్లీ ఈ ప్రాంతం వారు చాలా నష్టపోతారని అన్నారు. హైడ్రా కేవలం హైదరాబాద్ కి పరిమితం కాకుండా తెలంగాణ వ్యాప్తంగా అమలు కావాలని సీఎం రేవంత్ రెడ్డి,కి విజ్ఞప్తి చేస్తున్నానని, కానీ సామాన్యులను ఇబ్బంది పెడితే ఊరుకునే ప్రసక్తే లేదు అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ ఫ్లోర్ లీడర్ శివకుమార్ గౌడ్, కౌన్సిలర్లు బోధ యాదగిరి రెడ్డి, రాజామోని రాజు ముదిరాజ్, జాపాల సుధాకర్, బిజెపి సీనియర్ నాయకులు అశోక్ గౌడ్, మహేందర్ గౌడ్, స్వామి గౌడ్, వేణు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మురళీకృష్ణ ఆలయంలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



**అక్షరవిజేత, పాపన్నపేట**పాపన్నపేట మండల పరిధిలోని ఏడుపాయల పుణ్యక్షేత్రం పరిసరాల్లోని నాగసానిపల్లి గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ మురళీ కృష్ణ ఆలయంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. మురళీ కృష్ణ దేవాలయంలో ఉదయం అర్చకులు పెమ్మరాజు శ్యామసుందర్ రావు, రావికోటి రామశర్మ, రామారావు ల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పరమాత్మ స్వామి వారికి పంచామృతంతో అభిషేకాలు, విశేష ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల నుండి తరలివచ్చిన భక్తులు ఆలయంలో శ్రీ కృష్ణ పరమాత్ముడిని దర్శించుకొని విశేష పూజలు నిర్వహించి, స్వామివారి అనుగ్రహం పొంది ఆలయ అర్చకులు చే తీర్థప్రసాదాలు ను స్వీకరించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మురళీ కృష్ణ బృందం ఉచిత అన్నదానం కార్యక్రమాలు నిర్వహించి, తమతమ సేవలు అందించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్యామసుందర్, రామశర్మ, రాజశేఖర్,రామ్ శర్మ, ఏడుపాయల మాజీ చైర్మన్ పార్శి నర్సింలు,మాజీ డైరెక్టర్ లు ఇంద్రసేనారెడ్డి, యాబన్న, సాయిబాబా, మహేందర్,విష్ణువర్ధన్ రెడ్డి, రాజు, బొమ్మ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# టౌన్ లో దుప్పట్ల పంపిణీ అభినందనీయం...

**అక్షరవిజేత, దేవరకొండ టౌన్**దేవరకొండ లయన్స్ క్లబ్ జోన్ చైర్మన్ వనం బిక్షమయ్య జన్మదినం సందర్భంగా



సోమవారం దేవరకొండ బస్టాండ్ వద్ద పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ వస్కుల సత్యనారాయణ మాట్లాడుతూ.. జన్మదినాలు నాలుగు గోడల మధ్యన కాకుండా నలుగురిలో జరుపుకొని పేదవారికి సహాయం అందించడం అభినందనీయమని తెలిపారు. ప్రభాకర్, నిరంజన్, రాధాకృష్ణ, ఆంజనేయులు, సామ్సన్, జయలక్ష్మి పాల్గొన్నారు.

# మదర్ థెరిస్సా జయంతి



**అక్షరవిజేత, దేవరకొండ టౌన్** దేవరకొండ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం మదర్ థెరిస్సా జయంతి వేడుకలను నిర్వహించారు. ఆమె చిత్రపటానికి పూలమాలవేసి, నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి చిన్నారులకు పంచిపెట్టారు. స్పోర్ట్స్ సభ్యులు చెరుపల్లి విజయలక్ష్మి, మాస్టర్ జగన్ మాట్లాడుతూ.. ఆపదలో ఉన్నవారికి సహాయం చేస్తే, భగవంతుడికి సేవ చేసినట్టే అనే సిద్ధాంతంతో మదర్ థెరిస్సా జీవితం మొత్తం ప్రజాసేవకు అంకితం చేశారని కొనియాడారు.

# బీఆర్ఎస్ పాలకుల వల్లే చెరువులు కనుమరుగు

**హైడ్రాతో భవిష్యత్ తరాలకు మేలు కేఎల్ఆర్**



**అక్షర విజేత మహేశ్వరం**సమస్యల సుడిగుండంలో మహేశ్వరం నియోజకవర్గాన్ని గత పాలకులు ముంచారని ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో ప్రజల ఇబ్బందులను, సమస్యలను తెలుసుకున్నారు. భారీగా వచ్చిన అర్జీలను పరిశీలిస్తే మొత్తం భూకబ్జాలు, ఆక్రమణలు, చెరువులు కుంటలు మాయమైన విషయం తెలుస్తుందని కేఎల్ఆర్ అన్నారు. వరద ముంపు కాలనీలను ముంచేత్తిన గత బీఆర్ఎస్ పాలకులు పట్టించుకోలేదన్నారు. హైడ్రాతో త్వరలో ఎఫ్టీఎల్, బఫర్ జోన్ లను సరిచేసి చెరువులను పునరుద్ధరిస్తాం - అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతామని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# శ్రీసాయి స్కూల్లో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

అక్షరవిజేత, పాపన్నపేటపాపన్నపేట మండలం నార్సింగి శ్రీ సాయి స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం అత్యంత వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా చిన్నారులు వేసిన బాలకష్ణుడు, గోపికలు, రాధ, రుక్మిణి, సత్యభామ, యశోద వంటి వేషధారణలు అందర్నీ ఆకట్టుకున్నాయి. అనంతరం పాఠశాల ఆవరణలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. బ్రేక్ డ్యాన్సులు, ఆటపాటలు, అందర్నీ జూనియర్ డాక్టర్ పై జరిగిన ఘటనను ఉద్దేశించి చిన్నారులు చేసిన ప్రోగ్రాం అందర్నీ ఆకట్టుకుంది. చిన్నారులు వేషధారణలు అందర్నీ అలరించాయి. అలాగే ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు పాపన్నపేట, టేక్మాల్ మండలం నుండి విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ కృష్ణాష్టమి యొక్క విశిష్టతను, కృష్ణుని జన్మ వత్తాంతం, బాల్యం నుంచి కంస వధ తదితర అంశాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం భాస్కర్, నరేష్, మహేష్, శివ, ఉపాధ్యాయులు వినోద్, రమేష్, వివేక్, శ్రావణి, సమినా, శ్రీలత, సింధూర, రాజ్యలక్ష్మి, వందన, పూజిత, ప్రియాంక, చైతన్య తదితరులు పాల్గొన్నారు.




# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

– తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్



అక్షర విజేత గజ్వేల్:సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం పాములపర్తి గ్రామనికి చెందిన వడ్ల వెంకటేష్ అనారోగ్యంతో మరణించడం జరిగింది.విషయం తెలుసు కున్న తాజా మాజీ ఎంపీపీ పాండు గౌడ్ సోమవారం రోజు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపి ఆర్థిక సహాయం అందజేశారు.వారితో పాటు పిట్లా సత్యనారాయణ,జుట్టు సుధాకర్,మేకల శ్రీనివాస్,కుమ్మరి కరుణాకర్, ఉన్నారు.

# ఉలువలతో శ్రీకృష్ణున్ని రూపొందించిన రామకోటి రామరాజు

ఈ సృష్టిలో భవంతునికి సేవకు మించిన భాగ్యం మరొకటిలేదు

అక్షర విజేత గజ్వేల్ :కృష్ణాష్టమి పురస్కరించుకొని



వినూతనంగా నల్లనయ్య శ్రీకృష్ణునికి నల్లని ఉలువలను ఉపయోగించి అత్య అద్భుతంగా రూపొందించి సోమవారం నాడు రామకోటి కార్యాలయంలో ఆవిష్కరించి ప్రత్యేక పూజలు చేశారు. శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ శ్రీకృష్ణుడు బొధించిన భగవత్ గీత ప్రతి ఒక్కరు చదవాలన్నారు. మన హిందూ సంస్కృతి సాంప్రదాయాలు, హిందూ ధర్మాన్ని మర్చిపోవొద్దు అన్నారు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు అర్జుణుడికి ఉపదేశించిన ప్రతి శ్లోకం సకల మానవాళికి ఉపయోగపడే జీవిత పాఠం అన్నారు.

# జన్మదిన శుభాకాంక్షలు నర్ర నిషిత్

అక్షర విజేత గజ్వేల్ :కోటి కాంతుల చిరునవ్వులతో భగవంతుడు నీకు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకుంటూ నర్ర నిషిత్ కు తల్లితండ్రులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.




# యువత గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల జోలికి వెళ్ళవద్దు

ప్రజల రక్షణ మరియు సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి సీసీ కెమెరాలు చాలా ముఖ్యం

అక్షర విజేత గజ్వేల్ :మర్కుక్ మండలం శివార్ వెంకటాపూర్ గ్రామాన్ని గజ్వేల్ రూలర్ సిఐ మహేందర్ రెడ్డి మర్కుక్ ఎస్ఐ దామోదర్ సందర్శించారు. గ్రామంలో యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలను వాడినట్లు అనిపించిన లేదా అనుమానం కలిగించే విధంగా ప్రవర్తించిన పోలీస్ సిబ్బందికి తెలియజేయాలని గ్రామ ప్రజలకు సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని అనంతరం రూరల్ సీఐ మహేందర్ రెడ్డి, ఎస్ఐ దామోదర్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గ్రామాలను సందర్శించడం జరుగుతుందనీ అన్నారు. గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి ఆరా తీసి పరిష్కారం దిశగా ప్రయత్నాలు చేస్తామని గ్రామస్తులతో అన్నారు. ప్రజల రక్షణ సెన్సాఫ్ సెక్యూరిటీ గురించి గ్రామంలో సీసీ కెమెరాలు చాలా ముఖ్యమని 24 గంటలు పనిచేస్తాయని సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు పెద్దలు వ్యాపారస్తులు ప్రజాప్రతినిధులు సహకరించాలని గ్రామస్తులకు సూచించారు. గ్రామ ప్రధాన కూడలిలో మరియు ప్రవేశ, నిష్క్రమణ ప్రదేశాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం చాలా ముఖ్యమని తెలిపారు. గతంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు ప్రకృతి వైపరీత్యాల వల్ల పనిచేయడం లేదని సూచించారు. ఎప్పటికప్పుడు పిల్లలు ఏం చేస్తున్నారు అనేది తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలన్నారు. యువకులు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాల బారిన పడకుండా చూసుకోవలసిన పూర్తి బాధ్యత తల్లిదండ్రులకు ఉంటుందని తెలిపారు. యువకులు ఏదైనా మత్తు పదార్థాలు సేవిస్తున్నారని తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని వారిని పిలిచి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా నాటు సారాయి తయారు చేయవద్దని గ్రామస్తులకు సూచించారు. సైబర్ నేరాల పట్ల



అప్రమత్తంగా ఉండాలని బ్యాంకు అధికారులము రుణమాఫీ అయిందని కేవైసీ అప్డేట్ చేయాలని కారణాలతో సైబర్ నేరగాళు ఫోన్ చేస్తారు, ఎవ్వరు కూడా బ్యాంకు వివరాలు మీ వ్యక్తిగత వివరాలను ఇవ్వవద్దని సూచించారు. రుణమాఫీ విషయంలో ఏదైనా సమస్య ఉంటే నేరుగా బ్యాంకు వెళ్లి బ్యాంకు అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరించుకోవాలని సూచించారు. ఆన్లైన్ మోసాల బారిన ఎవరు కూడా పడవద్దని తెలిపారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే 1930 సైబర్ సెల్ జాతీయ హెల్ప్లైన్ నెంబర్ కు ఫోన్ చేసి ఫిర్యాదు నమోదు చేయాలని సూచించారు. గ్రామంలో ఎవరు కూడా బెల్ట్ షాప్ నడపవద్దని సూచించారు. గ్రామంలో ఎవరైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన లేదా గ్రామంలో ఎవరైనా అనుమానాస్పదంగా కనిపించిన వెంటనే డయల్ 100 కు కాల్ చేయాలని సూచించారు. ప్రజల సమస్యలు తీర్చడానికి ఎల్లవేళలా అందుబాటులో ఉండి సేవల అందిస్తామని తెలిపారు. ప్రజల ధన మాన ప్రాణ రక్షణకు పోలీస్ సిబ్బంది ఎప్పుడూ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. రాబోవు గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ఎలాంటి గొడవలు లేకుండా ఏ సమస్య ఉన్నా సామరస్యంగా పరిష్కరించుకోవాలని సూచించారు.

# యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ కోదాడ ఆధ్వర్యంలో ఘనంగామదర్ తెరిసా జయంతి వేడుకలు

అక్షరవిజేత కోదాడ స్థానిక నయానగర్ బాప్టిస్ట్ చర్చి ఆవరణలో కోదాడ వారి ఆధ్వర్యంలో భారతరత్న త్యాగాల పెన్నిధి కరుణామూర్తి సెయింట్ భారతరత్న మదర్ తెరిసా 114వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి నివాళులు అర్పించారు అసోసియేషన్ అధ్యక్షులు రెవ డాక్టర్ వి ఏసయ్య మాట్లాడుతూ మదర్ తెరిసా సేవలు శిరస్మరణీయమని ఇండియా దేశం కలకత్తా రాష్ట్రంలో కుష్ఠోగులకు పేదలకు అనారోగ్యం ఉన్నవారికి ఎంతో సేవ చేశారని వారి సేవను గుర్తించి భారత ప్రభుత్వం భారతరత్న అవార్డు ప్రదానం చేసిందని ఈమె ప్రపంచానికే గొప్ప ఆదర్శమూర్తి అని అన్నారు 45 సంవత్సరాల పాటు మిషనరీస్ ఆఫ్ శారిటి ని భారతదేశంలో ఇతర దేశాల్లో వ్యాపింపచేసేన ఘనురాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోదాడ మున్సిపాలిటీ క్రిస్టియన్ కో ఆప్షన్ సభ్యులు వంటపాక జానకి ఏసయ్య ప్రతి ఒక్కరూ మదర్ తెరిసా ను ఆదర్శం చేసుకోవాలని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీనివాసగౌడ్ జి ఆర్ అబ్రహం ఎం సుందర్రావు ఆనంద్ నాయక్ రాజేష్ ప్రభుదాస్ యవనస్తులు రాహుల్ రాంబాబు మోజస్ తదితరులు పాల్గొన్నారు.



# మద్యం సేవించి వాహనాలు నడిపితే చర్యలు

అక్షర విజేత కాగజ్ నగర్ ప్రతినిధికొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంలోని డాడానగర్ వద్ద ఎస్ఐ సుధాకర్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు సంబంధించిన ధృవీకరణ పత్రాలు వెంట ఉంచుకోవాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.



తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# పంచమ వేదం భగవద్గీత

**ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు**

**అక్షరవిజేత కోదాడ**పరమ పవిత్ర పరిశుద్ధ భగవద్గీత గ్రంథం పంచమ వేదం అని ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు అన్నారు. హుజూర్ నగర్ పట్టణంలో చైతన్య హైస్కూల్ వద్ద ప్రబోధ సేవా సమితి కోదాడ శాఖ అధ్యక్షుడు పోటు వెంకటేశ్వర్లు, జయవాణి దంపతుల నివాసంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా పోటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మొదటి నాలుగు వేదాలు రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణ వేదం మానవుడిని జన్మల వైపు తీసుకెళ్తాయన్నారు. శ్రీకృష్ణపరమాత్మ ద్వారా కురుక్షేత్ర యుద్ధ సమయంలో అర్జునుడికి బోధించిన భగవద్గీత జ్ఞానం పంచమ వేదం అన్నారు. శ్రీకృష్ణపరమాత్మ ద్వారా వెలువడిన భగవద్గీతలో కొంతమంది స్వార్ధపరులు కుట్రపూరితంగా కల్పిత శ్లోకాలను చేర్చడంతో పాటు భగవద్గీతను సామాన్య మానువులు చదవకుండా కుట్రలు పన్నారన్నారు. ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా త్రైత సిద్ధాంతం ఆధారంగా బాష్యం రాసిన భగవద్గీత గ్రంథం శ్రీకృష్ణుడి నిజభావాన్ని బహిర్గతం చేసిందన్నారు. మొదటి నాలుగు వేదాలు ప్రకృతి విషయాలు తెలిపితే, పంచమ వేదం అయిన భగవద్గీత జ్ఞానం మానవుడిని కర్మల నుంచి విముక్తుడిని చేసి చావు, పుట్టుకలు లేని ముక్తి మార్గాన్ని చూపుతుందన్నారు. భగవద్గీత జ్ఞానం తెలుసుకొని శ్రీకృష్ణ భగవాన్ చెప్పినట్లు ఆచరించినవారే మోక్షం పొందగలుగుతారని పేర్కొన్నారు. కలియుగం ఆరంభంలో



శ్రీకృష్ణాష్టమి పండుగను సామూహికంగా వీధుల్లో పెద్దఎత్తున జరుపుకునేవారని, అధర్మాలు వృద్ధి చెందిన తరుణంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను కేరింతలు కొడుతూ ఉట్లు కొట్టడం, డ్యాన్సులు వేయడానికి పరిమితం చేసుకున్నామన్నారు. త్రిమత ఏకైక గురువు, శతాధిక గ్రంథకర్త ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు ద్వారా త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివినవారు దేవుడి జ్ఞానం తెలుసుకుంటూ నేడు అనేక ప్రాంతాల్లో భావపూరితంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు నిర్వహిస్తున్నారన్నారు. కుల, మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ ఆచార్య ప్రబోధానంద యోగీశ్వరులు రచించిన త్రైత సిద్ధాంత గ్రంథాలు చదివి దేవుడి జ్ఞానం తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ నెల 31వ తేదీన శ్రీకృష్ణ ప్రతిమను పల్లకీలో ఉంచి ఊరు ఎరిగింపు (ఊరేగింపు) ఉత్సవం నిర్వహించడంతో వేడుకలు ముగుస్తాయన్నారు. త్రైత సిద్ధాంత జ్ఞానులు, స్థానికులు పాల్గొన్నారు.

# 38 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**అక్షర విజేత గజ్వేల్:**మర్కూక్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలో గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి, మర్కూక్ ఎస్ఐ దామోదర్ పోలీస్ సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ నిర్వహిస్తుండగా నరసన్నపేట గ్రామ శివారులో 38 క్వింటాళ్ల ప్రభుత్వ రేషన్ బియ్యం పట్టుకున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం పుట్టే గూడెం గ్రామానికి చెందిన మాలోత్ నవీన్ గా గుర్తించారు. వాహనం నెంబర్ %ూ07ఖ+%-1155 గల దానిలో ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా



ప్రభుత్వ రేషన్ బియ్యం అక్రమంగా తరలిస్తుండగా పోలీస్ సిబ్బంది సీజ్ చేసి కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా గజ్వేల్ రూరల్ సిఐ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం జిల్లాలో ఎక్కడైనా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక పిడిఎస్ రైస్ అక్రమ రవాణా చేసిన, నిల్వ ఉంచిన, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో చట్ట వ్యతిరేక కార్యక్రమాలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయడం జరిగిందనీ అన్నారు. గ్రామాలలో,పట్టణాలలో ఇసుక అక్రమ రవాణా చేసిన, పిడిఎస్ రైస్ అక్రమంగా దాచిపెట్టిన రవాణా చేసిన ఏదైనా చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100కు కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందనీ అన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకువెళ్లాలి**

**బిఆర్ఎస్ పార్టీ తోనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం**

**అక్షరవిజేత కోదాడ.** బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని అపార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ పైడిమరి సత్తిబాబు, కార్మిక విభాగం జిల్లా ప్రధానకార్యదర్శి షేక్ నయీమ్ లు అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని ఏ ఆర్ ఏ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన పట్టణ పార్టీ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ ల పేరుతో అధికారంలోకి వచ్చే ప్రజలను మోసం చేసిందని ప్రభుత్వ వైఫల్యాలను పట్టణంలో గడపగడపకు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లాలన్నారు. పార్టీ కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తను రానున్న రోజుల్లో తగిన గుర్తింపునిస్తామని పార్టీ బలోపేతం కోసం సైనికుల్ల పని చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ 10 ఏళ్ల పాలనలో రాష్ట్రంలో ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని త్వరలోనే మళ్లీ మంచి రోజులు రానున్నాయని తెలిపారు. ఈ సమావేశంలో కార్మిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి సీనియర్ నాయకులు షేక్ నయీమ్, పట్టణ అధ్యక్షులు కుక్కడపు బాబు, ప్రధాన కార్యదర్శి గట్ల కోటేశ్వరరావు,తుమ్మలపల్లి భాస్కర్, కర్ల సుందర్ బాబు, మామిడి రామారావు, హాజీ నాయక్, సాదిక్, మజాహర్, ఉపేందర్ గౌడ్,చీమ శ్రీను, నాగరాజు, నాసిర్ తదితరులు పాల్గొన్నారు



# కొర్వి క్రిష్ణ స్వామి 131 వ జయంతి వేడుకలు

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండల కేంద్రంలోని బ్లాక్ చౌరస్తా వద్ద కొర్వి క్రిష్ణ స్వామి 131 జయంతి సందర్భంగా ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో సోమవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దారం ఆదిరెడ్డి,బత్తిని శ్రీనివాస్,ముదిరాజ్ కులాస్తులు దొంతరవేణి శేఖర్, నీలం రవి,బొజ్జ నర్సయ్య,గడుగు రవి,ముత్యం అంజన్న పాల్గొన్నారు.



# నేటి నుండి మహేశ్వరంలో బోనాల ఉత్సవాలు



**మహేశ్వరంలో జరగబోయే ఎల్లమ్మ మైసమ్మ పోచమ్మ బోనాలకు కేల్లర్ కు ఆహ్వానం**

**అక్షర విజేత మహేశ్వరం**మహేశ్వరం గ్రామ పెద్దలు మరియు కాంగ్రెస్ నాయకులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జి కెఎన్ఆర్ ని కలిసి మహేశ్వరం లో జరగబోయే బోనాల మహెూత్సవానికి ఆహ్వానించడం జరిగింది ఈ సందర్భంగా కేఎల్ఆర్, భక్తులకు ఇబ్బంది కలగకుండా ఏరుపాట్లలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొనే విధంగా ఒక సమన్వయ కమిటీని బోనాల కొరకు వేయడం జరిగింది కాకి ఈశ్వర్ ఒత్తుల రఘుపతి కూన యాదయ్య కర్రోళ్ల రాములు కావలి చంద్రయ్య కటికల పరమేష్ గద్ద గూటి జంగయ్య వీరిని కమిటీ వేయడం జరిగింది ఇందులో పాల్గొన్నవారు మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు బంగారు గల లాజర్,శివగంగ చైర్మన్ అల్లె కుమార్, స్వర్ణ గంటి సుభాష్, గుర్రం బిక్షపతి, మోదిని రాకేష్, గుర్రం బాలయ్య, కూన వెంకటేష్, రాజు నాయక్, పాల్గొన్నారు

# శ్రీకృష్ణాష్టమి జన్మదిన వేడుకల్లో ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్



**అక్షర విజేత,నారాయణఖేడ్ :** నారాయణఖేడ్ మున్సిపల్ పట్టణం పరిధిలోని శ్రీ రాధాకృష్ణ మందిర్ లో శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా ఆలయానికి వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకున్న ఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్, పీసీసీ సభ్యులు కే శ్రీనివాస్ అనంతరం మందిర నిర్వాహకులు శాలువాతో సన్మానించారు ఇట్టి కార్యక్రమంలో వారితో మాజీ ఉపసర్పంచ్ భూమన్న, కళ్యాణ్ అశోక్, సాయి, చరణ్,తదితరులు పాల్గొన్నారు.

# సీఎం ఆర్ ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన నాగేష్ షేట్కార్

**అక్షర విజేత, నారాయణఖేడ్:**నియోజకవర్గం లోని సిర్గాపూర్ మండలం లోని కడపల్ తాండ కు చెందిన రాధికా బాయి కి 18,000/- అంతేర్గావ్ గ్రామానికి చెందిన అనిత కి 17,500/-సిర్గాపూర్ పట్టణానికి చెందిన అబ్దుల్ అజీమ్ గారికి 45,000/- గారికి సీఎం ఆర్ ఎఫ్ చెక్కులను పంపిణి చేసిన లిఉమ్మడి జిల్లా మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు నాగేష్ షేట్కార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు మెరుగైన వైద్యం ఉచితంగా అందించడానికి ఆరోగ్యశ్రీ పథకాన్ని 5 లక్షల నుండి 10 లక్షల కు పెంచడం జరిగిందని అన్నారు...ఇట్టి కార్యక్రమం లో మధు,గ్రామాల నాయకులు పాల్గొన్నారు



# శ్రీవిద్య పాఠశాలలో వైభవంగా కృష్ణాష్టమి వేడుకలు

**చిన్ని కృష్ణుడు-గోపికల వేషాధారణలో సందడి చేసిన చిన్నారులు**



**అక్షరవిజేత, పాపన్నపేట**నల్లనయ్య కృష్ణుడి పట్ల ఉన్న భక్తిని చాటుకునేందుకు కృష్ణాష్టమి రోజున పాపన్నపేట శ్రీవిద్య పాఠశాల విద్యార్థులు సందడి చేస్తూ, కృష్ణాష్టమి వేడుకలను సోమవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. చిన్నపిల్లల్ని రాధాకృష్ణులుగా అలంకరించి ఉట్టి కొడుతూ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులకు చదువుతోపాటు సంస్కృతి-సంప్రదాయాలు,శ్రీ కృష్ణుని జన్మ వృత్తాంతం తెలియజేయవలసిన అవసరం ఎంతైనా ఉందని శ్రీవిద్య పాఠశాల ప్రిన్సిపల్ రవీందర్ గుప్తా అన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలోని శ్రీవిద్య పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు అటహాసంగా నిర్వహించారు. శ్రీ కృష్ణ, గోపికల వేషధారణలో విద్యార్థులు ఆకట్టుకున్నారు. అంతేకాకుండా కృష్ణుని పాటలపై డాన్సులు చేస్తూ సందడి చేశారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమంలో విద్యార్థులు పోటీపడుతూ ఉట్టి కొట్టారు. పాఠశాల కరస్పాండెంట్ నిట్టలాక్షప్ప, సుమన్, ఉపాధ్యాయులు అనురాధ, దుర్గా, ప్రియాంక, మంజుల,జ్యోతి, ప్రధాన్, విలాస్,షీలా, స్రవంతి, నిర్మల, వనజ, సునీత, శ్వేత,రేణుక, పల్లవి, విజయ, దుర్గేశ్వరి, వసంత, ఇందిర, వసుంధర, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ గురించి అవగాహన కల్పించిన ఏసీపి కె. పురుషోత్తం రెడ్డి,




**అక్షర విజేత గజ్వేల్:**గజ్వేల్ ఏసీపి కె. పురుషోత్తం రెడ్డి, గజ్వేల్ ఇన్స్పెక్టర్ సైదా, ఆధ్వర్యంలో గజ్వేల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తూప్రాన్ చౌరస్తా, ఐఓసీ బిల్డింగ్ చౌరస్తా, ప్రజ్ఞాపూర్ ఎసిపి ఆఫీస్ ఎదురుగా నాకాబంది వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి అక్రమ రవాణా నివారణ గురించి, దొంగతనాల నివారణ గురించి వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై 42 వాహనాలపై కేసులు నమోదు చేయడం జరిగింది 3 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది

నార్కోటిక్ డ్రగ్స్ టెస్టింగ్ మిషన్ గురించి అవగాహన కల్పించారు ఈ సందర్భంగా గజ్వేల్ ఎసిపి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం గజ్వేల్ పట్టణం మూడు ప్రదేశాలలో సోమవారం సాయంత్రం నాకాబంది వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగింది. ట్రాఫిక్ నిబంధనలు పాటించని వైలేషన్స్ చేసిన వాహనదారులపై 42 కేసులు నమోదు చేయడం జరిగింది. మరియు మద్యం సేవించి వాహనాలు నడిపిన ముగ్గురి పై డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ అడిషనల్ సీఐ ముత్యంరాజు, ఎస్ఐలు శంకర్, కరుణాకర్ రెడ్డి, విజయ్ కుమార్, దామోదర్, చంద్రమోహన్,మరియు గజ్వేల్ టౌన్, గజ్వేల్ రూరల్ సర్కిల్సిబ్బంది పాల్గొన్నారు.

# చేర్యాలలో అక్రమ కట్టడాలను కూల్చేయాలి

**హైడ్రా పేరుతో సర్కారు రాజకీయ కుట్ర**

**మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్**



**అక్షర విజేత, కొమురవెల్లి:** హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ అసెట్ (ప్రొటెక్షన్ ఏజెన్సీ) హడలెత్తిస్తున్నది. కాగా హైడ్రా పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయ కుట్రలకు తెరతీసిందని బీఆర్ఎస్ నేత, మున్సిపల్ కౌన్సిలర్ పచ్చిమడ్ల సతీష్ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ హైడ్రా పేరుతో అక్రమ కట్టడాల కూల్చడాలను స్వాగతిస్తున్నామని అన్నారు. దీన్ని రాజకీయ కుట్రగా కాకుండా ప్రభుత్వ భూముల్లో ఆక్రమణలను తొలగించడం, చెరువులను కాపాడలన్నారు. పర్మిషన్ లేని నిర్మాణాలు, బఫర్ జోన్, చెరువులను ఆక్రమించి ఎఫ్? టీఎల్ పరిధిలో నిర్మించిన బిల్డింగ్ లను నేలమట్టం చేయాలనీ సూచించారు. హైడ్రాను చేర్యాల లో కూడా అమలు చేయాలన్నారు. చేర్యాల లోని కుడి చెరువు పరిధిలో ఉన్న భూముల్లో అక్రమ కట్టడాలు ఉన్నాయని అందుకు వాటిని గుర్తించి కూల్చేయాలని తెలిపారు. జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ కీ చెందిన అనురాగ్ కాలేజీ అన్ని అనుమతులతోనే నిర్మించారని, అక్కడ ఎంతో మంది విద్య, వైద్యం పొందుతున్నారని తెలిపారు. రాజకీయ దురుద్దేశంతోనే కాలేజీలు, విద్యాసంస్థలపై ప్రభుత్వం దాడులు చేస్తుందని సతీష్ గౌడ్ మండిపడ్డారు. రుణమాఫీపై కుంటిసాకులు చెప్పడం కాదు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. సమస్యల వలయంలో రాష్ట్రం ఉంటే రాజకీయ కుట్రలకే ఈ ప్రభుత్వం పరిమితమవుతోందన్నారు.

# అశ్వారావుపేటలో కృష్ణాష్టమి సంబరాలు:

## లెర్న్ ఫర్ లైఫ్ స్కూల్‌లో పిల్లల సందడి

**అక్షర విజేత అశ్వారావుపేట,**అశ్వారావుపేట మండలంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామున నుంచే భక్తులు తమ ఇళ్ళలో, దేవాలయాల్లో కృష్ణుడికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా లెర్న్ ఫర్ లైఫ్ స్కూల్ పిల్లలు కృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో చక్కగా అలంకరించి, సందడి చేశారు. వారి సరికొత్త వేషాలు, అందమైన రూపాలు అందరినీ ఆకట్టుకున్నాయి. సాయంత్రం పలు వీధుల్లో ఉట్లు కట్టారు. యువకులు ఉట్లను పగలకొట్టేందుకు పోటీపడారు. ఉట్లు కొట్టి బహుమతులు గెలుచుకోవడంలో వారు ఉత్సాహంగా పాల్గొన్నారు. లెర్న్ ఫర్ లైఫ్ స్కూల్ విద్యార్థుల చలాకీతనం, ఉత్సాహం, భక్తి తాలూకూ ప్రదర్శనలు, ఉత్సవానికి మరింత ప్రత్యేకతను జోడించాయి. కృష్ణాష్టమి పండుగను సంతోషంగా, భక్తిశ్రద్ధలతో మండలవ్యాప్తంగా జరుపుకున్నారు.



# వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం



**అక్షర విజేత,చొప్పదండి:** భూపాలపట్నం గ్రామానికి చెందిన ఆవుల కనుకయ్య తండ్రి రాయమల్లు. ట్రాక్టర్ నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. వీరి జీవన పరిస్థితి కూడా అంతంత మాత్రంగానే వుండేది. ఆర్థిక ఇబ్బందులూ కుటుంబాన్ని చాలా భాధించేవి. అయిన కూడా జీవితాన్ని నెట్టుకొస్తున్న తరుణంలో అతనికి బ్లడ్ ఇన్ఫెక్షన్ వల్ల రావడం అతనికి కాళ్ళు, చేతులకు పుండ్లు అయి అనారోగ్యానికి గురయ్యాడు. ట్రాక్టర్ కూడా నడపలేని స్థితి దాంతో కుటుంబ పరిస్థితి చాలా దుర్భరంగా మారింది. ఈ వ్యాధి తో సంవత్సర కాలం గా పోరాడుతున్నాడు. వైద్య ఖర్చులు నిమిత్తం ఎవరైనా దాతలు వుంటే ముందుకు వచ్చి తనకు ఆర్థిక సహాయం అందించాలని కోరుతున్నారు. ఈ విషయం తెలుసుకొన్న మిత్రుడు పులి తిరుపతి కొంత ఆర్థిక సహాయం తన వంతు సహాయంగా అందజేశారు. అదేవిధంగా దాతలు ముందుకు వచ్చి అతని వైద్య ఖర్చులకు సహకరించాలి అని కోరారు .

# మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం

**అక్షర విజేత మల్యాల కొండగట్టు**మల్యాల మండలం



ముత్యంపేట గ్రామానికి చెందిన మల్యాల గంగాధర్ గత నెలలో మరణించగా వారి కుటుంబ సభ్యులకు సోమవారం ముత్యంపేట గ్రామం లోని 3 అంబేద్కర్ యువజన సంఘాల ఆధ్వర్యంలో సంఘ సభ్యులు 50 వేల రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మోత్కుల నర్సయ్య,మల్యాల రాజు,మ్యాక లక్ష్మణ్,సిద్ధంకి శాంతి కుమార్,పూడూరి స్వామి,మారంపెల్లి సంజీవ్,మల్యాల గంగాధర్, పూడూరి పురుషోత్తం,ఎనగందుల మహేష్ లతోపాటు సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# హెల్మెట్, నంబర్ ప్లేట్ లేకుండా వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు

**అక్షర విజేత, మోర్తాడ్** బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన ముప్కల్ గ్రామంలో హెల్మెట్, నంబర్ ప్లేట్ లేకుండా, సేవించి మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఎస్సై రజినీకాంత్ వాహనదారులకు అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలు నడిపితే కఠిన చర్యలు చేపడతామని ఎస్సై రజినీకాంత్ హెచ్చరించారు. కార్యక్రమంలో వాహనదారులు, పోలీసులు పాల్గొన్నారు.



## కాట్నపల్లిలో కృష్ణాష్టమి వేడుకలు



తాజా మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో

అక్షర విజేత,చొప్పదండి:కాట్న పెల్లి గ్రామంలో శ్రీకృష్ణుడుని పుట్టినరోజు సందర్భంగా అక్కడ ఉన్న యువతకు మరి యూత్ పిల్లలకు మేరకు ప్రాథమిక పాఠశాలలో మాజీ ఎంపిటిసి కట్టెకోల తార లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఉట్టికార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ ఉన్న యూత్ తో స్వీట్ పంపించేసి పటాకులు పేలుస్తూ అంగరంగ వైభవంగా వేడుకలు జరుపుకున్నారు

## తల్వేదలోఘనంగా కృష్టాష్టమి వేడుకలు



అక్షర విజేత, నందిపేట్నందిపేట్ మండలం తల్వేద గ్రామం లో విడిసి, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో సోమవారం కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సంబరాల్లో ఇందులో భాగంగా పిల్లలు కృష్ణ గోపి కల వేషాధారణతోవచ్చి ఉట్టి కొట్టి గ్రామ ప్రజలను అలరించారు ఇందులో భాగంగా పెద్ద ఎత్తున ప్రజలు హాజరై సంబరాలు జరుపుకున్నారు. సంబరాల్లో వీడిసి మెంబర్స్ ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## వాడ వాడల ఘనంగా శ్రీ కృష్ణాష్టమి



అక్షరవిజేత, దేవరకొండ టౌన్శ్రీకృష్ణ భగవానుని జన్మదినం అయినటువంటి కృష్ణాష్టమి సందర్భంగా నగరంలో పలు శ్రీ కృష్ణాష్టమి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం ఈ సంబరాల్లో ఇందు భాగంగా పిల్లలు కృష్ణ గోపికల వేషధారణలతో వచ్చి సంబరాలు జరుపుకున్నారు.

## అల్వాల్ లో పీస్ కమిటీ మీటింగ్

అల్వాల్వినాయక చవితి సందర్భంగా 11 రోజుల పాటు జరిగేటువంటి ఉత్సవాల్లో భాగంగా గణేష్ మండపాలు, ఊరేగింపులు మరియు అనేక రకాల రికార్డ్ డాన్స్ లు స్టేజ్ ప్రోగ్రామ్స్ ఆర్కెస్ట్రా లాంటి వివిధ కార్యక్రమాలు ఎలాంటి గొడవలు గాని సమస్యలు లేకుండా చాకచక్యంగా వ్యవహరించి గణేష్ మండప ఆర్గనైజర్స్ పీస్ ఫుల్ గా జరుపుకోవాలని మరియు అన్ని విధాల ప్రభుత్వ పరిమిషన్లు గానీ ఎలాంటి సమస్యలు ఉన్నా కూడా పోలీసు దృష్టికి తీసుకురావాలని సిఐ రాహుల్ దేవ్ పీస్ కమిటీ మీటింగ్లో గణేష్ మండప ఆర్గనైజర్స్ కి వెల్లడించారు. మరియు అల్వాల్ ప్రశాంతమైన వాతావరణం ఉండాలంటే హిందూ ముస్లిం భేదాభిప్రాయాలు లేకుండా పండుగలు జరుపుకోవాలని సూచించారు

# దొంతికుంట చెరువు రూపురేఖలే మార్చిన కబ్జాదారులు





అశ్వారావుపేటకు హైడ్రా స్థాయి మిషన్ రావాలంటున్న ప్రజలు

పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా మంజూరు చేసిన రెవెన్యూ?

అక్షర విజేత అశ్వారావుపేట భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలం హైదరాబాద్ నగర పరిరక్షణ కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ ఎసెట్స్ మానిటరింగ్ అండ్ ప్రొటెక్షన్) మిషన్ పలు ప్రాంతాల్లో ప్రజలను ఆకర్షిస్తోంది. చెరువులు గుంటలను కబ్జాలు చేసి అవినీతి అధికారుల అండతో కోట్లు గడిస్తున్న రియల్టర్లు, రాజకీయ నాయకులు, గుత్తేదారుల భరతం పడుతున్న హైడ్రా మిషన్ తమ ప్రాంతాల్లో కూడా విస్తరిస్తే బాగుండని ప్రజలు విస్తృతంగా చర్చించుకుంటున్నారు.



అశ్వారావుపేట మండలంలో కబ్జాకు గురైన దొంతికుంట చెరువు, అంకమ్మ చెరువు, అనేక పంట కాలువలు, కుంటలు, పెదవాగు ప్రాజెక్టు, ప్రభుత్వ స్థలాలు ఇలా అనేక ప్రాంతాల్లో అనేక ప్రభుత్వ భూములను చెరువులను కుంటలను ఆక్రమించుకొని అవినీతి అధికారులు అండదండలతో రిజిస్ట్రేషన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు చేయించుకుని సామాజిక ఆస్తిని అనుభవిస్తున్నారని, ఇటువంటి వాటిని నిరోధించాలని గత 30 40 సంవత్సరాలుగా ప్రజలు ఆందోళన నిర్వహిస్తున్నప్పటికీ ఎటువంటి చర్యలు చేపట్టకపోగా కబ్జాలు ఆగకపోగా మరింత పెచ్చుమీరగుతున్నాయని, అశ్వారావుపేట దొంతికుంట చెరువు 35 ఎకరాల విస్తీర్ణం నుండి 12 ఎకరాల స్థాయికి పడిపోయిందని, ఇప్పటికీ పెద్ద పెద్ద అపార్ట్మెంట్లు, పెద్ద పెద్ద కట్టడాలు ఇంకా కొనసాగుతూనే ఉన్నాయని, చెరువు మధ్యలో ప్రహరీ గోడ నిర్మాణం కూడా చేశారని, విరామం లేని కబ్జా దొంతికుంట చెరువులో కొనసాగుతుందని, అంకమ్మ చెరువు శివారు ముంపు ప్రాంతాన్ని కూడా కొందరు పెద్దల ముసుగులో ఆక్రమించుకొని రిజిస్ట్రేషన్లు పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా సాధించారని, అశ్వారావుపేట పట్టణం మరియు చుట్టుపక్కల అనేక పంట కాలువలను తుడిచిపెట్టి రియల్ ఎస్టేట్ ప్లాట్లుగా మార్చారని, పెదవాగు ప్రాజెక్టులో సుమారు 100 ఎకరాలు పైగా ప్రాజెక్టు భూమిని ఆక్రమించి రాజకీయ అండదండలతో ధన బలంతో అనేకమంది పట్టాలు చేయించుకున్నారని, ఇలా చాలా భూమి కబ్జాకు గురి కావటం వలన పెద్దవాకు ప్రాజెక్టు కొట్టుకోవడానికి కారణమైందని, ఇటువంటి వాటికి హైదరాబాదులో ఏర్పాటుచేసిన హైడ్రా స్థాయి మిషన్ ను రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తే ఇటువంటి ఆగడాలను అరికట్టవచ్చని ప్రజలు పుంకాలు పుంకాలుగా చర్చించుకోవడం గమనార్హం. అశ్వారావుపేట పట్టణంలో కూడా 30 40 సంవత్సరాల క్రితం నక్షాలు మ్యాపులు ఆధారంగా సర్వే నిర్వహించి ప్రభుత్వ భూములను వెలికి తీయాలని, ప్రభుత్వ ఆస్తులను కబ్జాల పేరుతో కైంకర్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకొని సామాజిక ఆస్తులను కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# ఇస్కాన్ నిజామాబాద్ ద్వారక నగర్ వారి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం

అక్షర విజేత, మోర్తాడ్ :భీమ్ గల్ పట్టణంలోని ఇస్కాన్ నిజామాబాద్ ఆధ్వర్యంలో సోమవారం రోజున జేబీఎస్ గార్డెన్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. మధ్యాహ్నం ఒంటి గంట సమయం నుండి భజన కార్యక్రమం కీర్తన, కార్యక్రమం ,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు . ఇస్కాన్ సుందర్ రూప్ దాస్ ప్రభు ఆధ్వర్యంలో శ్రీకృష్ణ పల్లకి సేవను జేబీఎస్ గార్డెన్ నుండి సుదర్శన టాకీస్ వరకు పల్లకి సేవ ను ఊరేగింపుగా హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ నినాదాలతో, భక్తుల భజన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గంగా విద్యానికేతన్ హై స్కూల్ పిల్లలతో నాట్య నృత్యాలు జరిపించారు. నామం- నిత్య శ్రీ కృష్ణ ప్రీర్థర్థం, శ్రీకృష్ణ యొక్క కుంభాభిషేకం సేవ జూలన్, సేవ శ్రీకృష్ణ లీలామృత శ్రావణం చివరగా మహా హారతి భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణ భగవాన్ కి హారతి ఇవ్వడం జరిగింది. తదనంతరం ఉల్లి, వెల్లుల్లి లేకుండా అన్ని రకాల వంటలతో చప్పన్ బోగ్ భగవంతునికి సమర్పించడం జరిగింది. సుమారుగా 500 మందికి పైగా



భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ నామ హటాప్రచార సుందర్ రూప్ దాస్ , శివకుమార్, సనాతన, లక్ష్మీనారాయణ ,దత్తాత్రి, జవ్వాజి శ్రీనివాస్, చంటి నరేష్, బాల మురళీకృష్ణ, పతాని ప్రవీణ్ ,పురస్తు లింబాద్రి ,గోపు రాజు, పెద్ద ఎత్తున మహిళలు, భక్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అమ్మవారి దయతోనే రైతుల రుణం తీర్చుకుంటున్నాం

మహేశ్వరం నియోజకవర్గంలో

జరిగిన బోనాల ఉత్సవాల్లో కేఎల్ఆర్

కొత్త వైరస్ లు సోకకుండా.. తల్లి చల్లని చూపు ఉండాలని వేడుకోలు

అక్షర విజేత మహేశ్వరంమహేశ్వరం నియోజకవర్గం హర్షగూడ, జైతారం, బాచుపల్లి, నేదునూరు - మన్నెగూడ గ్రామాల్లో పోచమ్మ - మైసమ్మ - పెద్దమ్మతల్లి బోనాల ఉత్సవాల్లో కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, పాల్గొన్నారు. బోనమెత్తిన ఆడపడుచుల దీవెనలు, గ్రామ పెద్దల సత్కారాలతో ఆసాంతం కాంగ్రెస్ నేతలకు ఘన స్వాగతం లభించింది. గతంలో కరోనా మహమ్మారిని పారదోలిన అమ్మవారు - ఈయేడు కొత్త వైరస్ లను తెలంగాణ ప్రజల దరిచేరకుండా మోక్షం కల్పించాలని వేడుకున్నారు కేఎల్ఆర్.పంటలు బాగా పండి.. అన్నదాతలు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. రైతునేస్తం.. హస్తం పార్టీ కాబట్టే ఏకకాలంలో రుణమాఫీ చేసి... ఇంకా కానీ వారికి త్వరలోనే చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు హామీ ఇచ్చారని గుర్తు చేశారు కిచ్చెన్న. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





తెలుగు జాతీయ దినపత్రిక అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

# అంగట్లో పట్టా పాస్‌బుక్ లు

ప్రభుత్వ స్థలం ఉంటే చాలు పాస్ బుక్ లు తయారు

రూ.5 వేల నుంచి 50 వేల వరకు వసూల్

బొందెం చెరువు శిఖంలో మరోసారి వెలుగులోకి



**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి**నిజామాబాద్ నగరంలో ప్రభుత్వం పేదలకు ఇచ్చే భూములకు సంబంధించిన పట్టాలు అంగట్లో సరుకులా మారాయి. ప్రభుత్వం పేదలకు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నవారికి ఇచ్చే పట్టా పాస్ బుక్ లు విచ్చలవిడిగా వినియోగంలో ఉన్నాయి. ఈ నెల 17న సర్కారు వారు నాగారంలోని పదవ డివిజన్ బొందెం చెరువు శిఖం భూమిలో ఆక్రమణలు తొలగించినప్పుడు పట్టాపాస్ బుక్ లు బహిర్గతమయ్యాయి. స్థానికంగా ఉండే ఒక ప్రధాన పార్టీకి చెందిన నగర కీలక నేత అనుచరులు తమకు పట్టాపాస్ బుక్ లతో సంబంధిత భూమిని అమ్మినట్లు బాధితులు ఫిర్యాదు చేశారు. నిజామాబాద్ నగరంలోని 10,11,12,13,14 డివిజన్ లలోని ప్రభుత్వ భూములలో పట్టాలు ఇచ్చేకల్చర్ ఉమ్మడి రాష్ట్రంలో ఉంది. అప్పటి వరకు వేల మంది పేదలకు సర్కారు వారు భూమి పంపిణీ చేసింది. అందులో బీపీఎల్ వారికే ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు బీడీ కార్మికులకు, వికలాంగులకు, చాట కార్మికులకు, దడువాయి, హమాలీ, డ్రైవర్లు, ఎలక్ట్రిషియన్లు, ఇమామ్, మౌజన్ లకు భూమి పంపిణీ చేసింది. ఉమ్మడి రాష్ట్రంలో ఈ పంపిణీ కార్యక్రమం జరిగింది. కానీ నేటికి అవే పట్టాల పేరు మీద భూ పంపిణీ, పట్టా భూముల పేరిట అమ్మకాలు సాగుతున్నాయి. 2012లో ఆనాటి బీజేపీ ఎమ్మెల్యే యెండల లక్ష్మీనారాయణ అనర్హుల వద్ద పట్టాలు ఉన్నాయని, నకిలీ పట్టాలు తయారు చేస్తున్నారని ఫిర్యాదుచేసి దాదాపు 1200 పట్టాలు రద్దు చేయించారు. కానీ అక్కడ పోజిషన్ పేరుతో ఉన్న వారి వద్ద నుంచి నయానో, భయానో బెదిరించి తక్కవ ధరలో కొందరు భూములను కొట్టేశారు. మరికొన్ని భూములకు వారే పట్టాలు తయారు చేసి అమ్మకాలు చేశారు. ఇదిలా ఉండగా 2023లో నగరంలోని దుబ్బ ప్రాంతంలో ప్రభుత్వ స్థలాల కోసం పట్టాలు పుట్టుకొచ్చాయి. బైపాస్ రోడ్డులోని ఎల్లయ్యచెరువు వద్ద కూడా ఉన్నప్రభుత్వ భూములను అమ్మకాలకు పెట్టారు. ఈ విషయంలో 3వ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదయింది. అందులో కేసు నమోదు అయిన వారు అప్పటి పోలీసు బాసుకు డబ్బులు ఇచ్చి తప్పించుకున్నారు. నిజామాబాద్ నగరంలో ఎక్కడ ప్రభుత్వ భూములున్న అక్కడ పట్టాలు తయారు చేసి అమ్మే గ్యాంగ్ లకు కొదవలేదు. నాగారంలోనూ సంబంధిత గ్యాంగ్ కు పెద్ద నెట్ వర్కే ఉంది. దాని వెనుక అధికారపార్టీకి చెందినప్రజాప్రతినిధి హస్తం ఉండడంతో అన్ని ప్రభుత్వ శాఖల సమన్వయంతో నకిలీ పట్టాల దందా కొనసాగుతుంది. 2009లో నిజామాబాద్ తహసీల్దార్ కార్యాలయం అగ్నికీలల్లో దగ్ధం కాగా కీలకమైన రెవెన్యూ రికార్డులు కాలిపోయాయి. ఆనాడు అధికార పార్టీలో ఉన్న కీలక నేత ఒకరు భూముల రికార్డులు ఎవ్వరికి చిక్కకుండా కాల్చివేశారనే ఆరోపణలున్నాయి. ఇప్పటి వరకు ఆ కేసు తేలనే లేదు. కానీ నేడు కూడా ప్రభుత్వం ఇచ్చే పట్టా భూముల క్రయవిక్రయాలు జరుగుతున్నాయి. రోజురోజుకు కొత్త పట్టాలు పుట్టుకొస్తున్నాయి. 3వ టౌన్ లో గతంలో జరిగిన కేసును పోలీసులే నీరుగార్చగా ఇటీవల బొందెం చెరువు శిఖం భూమిలో అక్రమ పట్టాలతో భూముల క్రయవిక్రయాలు చేసిన దానిపై ఈ నెల 19న 5వ టౌన్ పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసు ఉంటుందా? నీరుగారుతుందా అనే సంశయాలు వ్యక్తమౌతున్నాయి.

## హిందూ జ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కృష్ణ భగవానుడి ఊరేగింపు

**అక్షరవిజేత,పెబ్బేరు:**పెబ్బేరు మునిసిపాలిటీ కేంద్రంలో సోమవారం శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను పురస్కరించుకుని త్రైత సిద్ధాంత ప్రబోధ సేవాసమితి హిందూ జ్ఞాన వేదిక పెబ్బేరు కమిటీ ఆధ్వర్యంలో పెబ్బేరు పట్టణంలో ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు శ్రీకృష్ణ భగవాణుడుని ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఉదయం పూజాది కార్యక్రమాల అనంతరం ఎస్బీబీ ప్రక్కన కృష్ణ వేదిక నుండి సుభాష్ చౌరస్తా,బస్ స్టాండ్ మీదుగా,కొల్లాపూర్ కమాన్ వరకు,తిరిగి మళ్ళీకృష్ణ వేదిక వరకు ఊరేగింపు నిర్వహించడం జరిగింది. అంగరంగ వైభవంగా కోలాటములతో,జయ కృష్ణ నినాదాలతో, భగవద్గీత శ్లోక ఉచ్చారణలతో గ్రామస్తులు, భక్తులు,పరవశించి పాల్గొన్నారు.



## పోయిన పర్సును గుర్తించి అదే వ్యక్తికి అందించిన పోలీసులు

**అక్షరవిజేత,పెబ్బేరు:**పెబ్బేరు పట్టణంలో శనివారం జరుగు సంతకు వచ్చి పర్సు పొగుకున్న వ్యక్తికి పర్సును సోమవారం పెబ్బేరు పోలీసులు అందించారు. వివరాలలోకి వెళితే ఈ నెల 24 వ తేదీ శనివారం రోజు హైదరాబాద్ కు చెందిన ఎండీ జహీర్ హుస్సేన్ తండ్రి నజీర్ హుస్సేన్ వ్యాపార నిమిత్తం పెబ్బేరు సంతకు రావడం జరిగింది.సంత ముగించుకొని పోయే క్రమంలో దారిలో వారి పర్సు పడిపోయింది.అట్టి పర్సు గురించి వారు పోలీస్ స్టేషన్ కు వచ్చి తెలుపగా పోలీసులు సీసీ కెమెరాల ద్వారా పరిశీలించి అట్టి పర్సు దొరికిన వ్యక్తిని గుర్తించి వారి నుండి రికవరీ చేసిబీపర్సులో ఉన్నా పదివేల రూపాయలు,రెండు డెబిట్ కార్డులు,మూడు ఏటీఎం కార్డులు మరియు ఇతర విలువైన కాగితాలు పోగొట్టుకున్న వ్యక్తికి హైదరాబాద్ నుండి పిలిపించి వారికి సోమవారం అప్పజెప్పడమైనదని పెబ్బేరు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.పోలీసుల నిర్వర్తించిన విధుల పట్ల పెబ్బేరు ప్రజలు హర్షవ్యక్తం చేశారు.కార్యక్రమంలో సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.



## వాహనాల తనిఖీ



**సిద్దిపేట**ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించకుండా నెంబర్ ప్లేట్ లేని తదితర ట్రాఫిక్ వైలేషన్ పై 350 వాహనాలపై కేసులు నమోదు చేసామని పోలీస్ కమిషనర్ డాక్టర్ బి. అనురాధ వెల్లడించారు,. జిల్లా వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు 62 నమోదు చేసాం. నుమానాస్పదంగా ఉన్న వ్యక్తులపై ఫింగర్ ప్రింట్ డ్రైవ్ ద్వారా 225 వ్యక్తులను తనిఖీ చేసాం. గజ్వేల్, సిద్దిపేట, హుస్నాబాద్ పట్టణాలలో ఉన్న లాడ్జిలను తనిఖీ చేసామని అన్నారు,రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మరియు డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలు అక్రమ రవాణా నివారించడం గురించి తదితర అంశాలను దృష్టిలో ఉంచుకొని జిల్లా వ్యాప్తంగా వాహనాల తనిఖీ నిర్వహించడం జరిగిందన్నారు. తరచుగా సర్ప్రైజ్ వాహనాల తనిఖీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపవద్దని ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు నెంబర్ ప్లేట్ తప్పకుండా వేయించుకోవాలని సూచించారు. పోలీస్ అధికారులు సిబ్బంది తరచుగా లాడ్జిలలో తనిఖీలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్లు లక్ష్మీ బాబు, విద్యాసాగర్, ఉపేందర్, శ్రీను, సైదా, లతీఫ్, శ్రీనివాస్, ప్రవీణ్ కుమార్, మురళి, ఎస్ఐలు, పాల్గొన్నారు.

## వాగులో చిక్కుకున్న వాహనం

**నిజామాబాద్**నిజామాబాద్ జిల్లా మోర్తాడ్ మండలం ధర్మోరా గ్రామంలో వాగులో చిక్కుకున్న టాటా ఏసీ వాహనం బాల్కొండ కి చెందిన.నువ్వుల వ్యాపారి ఉదయం పూట ధర్మోరా పాలెం కి వెళ్లి వస్తుండగా ఒక్కసారిగా రాత్రి కురిసిన వర్షానికి చెక్ డ్యామ్ ప్రవాహం పెరిగింది.దింతో టాటా ఏసీ వాహనం అతని పని వారు వాగు నీటిలో చిక్కుకున్నారు.దీంతో ఇది గమనించిన స్థానికులు ముందుగా ట్రాక్టర్ సాయంతో బయటకు తీయడానికి ప్రయత్నం చేశారు అలా కుదరకపోవడంతో వెంటనే వాహనంలో ఉన్న ముగ్గురిని జేసీబీ సహాయం తో స్థానికులు కాపాడారు.

## శ్రీవారి ఆలయ మాఢ వీధులను పరిశీలించిన సివిఎస్వో

**తిరుమల,**తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలు అక్టోబరు 4 నుండి 12వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో భద్రత పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలను సోమవారం టిటిడి సివిఎస్వో శ్రీధర్, అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సివిఎస్వో భక్తుల రద్దీకి అనుగుణంగా విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. వాహనమండపం, భక్తులు గ్యాలరీలలోనికి వచ్చేందుకు మాడ వీధులలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, గ్యాలరీలలోని ముఖ్యమైన ప్రాంతాలను పరిశీలించారు. ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనాల పార్కింగ్, తదితర అంశాలను పరిశీలించి పలు సూచనలు చేశారు.
ఈఈలు సుబ్రహ్మణ్యం, శ్రీసుధాకర్, డిప్యూటీ ఈవోఆశాజ్యోతి, ఆర్యోగ శాఖ అధికారి డా.మధుసూదన్ రావు, విజివోలు సురేంద్ర, రామ్ కుమార్, నంద కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆగస్టు 27న టిటిడి స్థానిక ఆలయాలలో గోకులాష్టమి వేడుకలు

**తిరుపతి**తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి ఆలయంలో వున్న శ్రీ కృష్ణ స్వామివారి ఆలయం, తిరుపతిలోని శ్రీ గోవిందరాజ స్వామివారి ఆలయంలో, శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో వున్న శ్రీ వేణుగోపాలస్వామివారి ఆలయం, నారాయణవనం శ్రీకల్యాణ వేంకటేశ్వరస్వామివారి ఆలయాలలో ఆగస్టు 27వ తేదీ గోకులాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. అదేవిధంగా ఆగష్టు 28వ తేదీ ఉట్లోత్సవం వైభవంగా జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

## నేటి నుంచి రుణమాఫీ కాని వారి వివరాల సేకరణ

**హైదరాబాద్**అర్హులై రుణమాఫీ కాని రైతుల వివరాల నమోదుకు రైతుభరోసా పంట రుణ మాఫీ యాప్ ను ప్రభుత్వం తీసుకొచ్చింది. రేపటి నుంచి వారి వివరాలను నమోదు చేయాలని వ్యవసాయశాఖ అధికారులను ఆదేశించింది. రూ.2 లక్షల లోపు మాఫీ కాని వారి రుణఖాతాలు, ఆధార్ కార్డు తనిఖీ చేసి కుటుంబ సభ్యుల వివరాలను యాప్‌లో అప్లోడ్ చేయాలంది. కాగా రూ.2 లక్షలు దాటిన వారి విషయంలో రుణమాఫీ ఎప్పుడు చేస్తామనేది ప్రభుత్వం వెల్లడించలేదు.

## త్యాగానికి ప్రతిరూపమే ప్రేమ, బంధం: సమంత

**హ్యైర్కబద్ ఆగష్టు 26**నటుడు నాగచైతన్య నుంచి విడిపోయాక నటి సమంత బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆమె 'సిటాడెల్: హనీ బన్నీ' అనే వెబ్ సిరీస్ లో నటిస్తోంది. రాజ్ నిడిమోరు, డికె డైరెక్షన్ లో వస్తున్న ఈ వెబ్ సిరీస్ లో వరుణ్ ధావన్ నటిస్తున్నాడు. సమంత దీని తర్వాత 'బంగారం' అనే సినిమాలోనూ కనిపించనున్నది. నాగచైతన్య, శోభితా ఎంగేజ్మెంట్ తర్వాత సమంత కూడా డైరెక్టర్ రాజ్ నిడిమోరుతో డేటింగ్ చేస్తోందంటూ నిరాధార పోస్ట్ లు నెట్టింట సందడి చేశాయి.ఇలాంటి నేపథ్యంలో సమంత రుత్ ప్రభు తాజాగా ఇన్ స్టాగ్రామ్ లో పోస్ట్ పెట్టింది. 'ప్రేమ' గురించి ఏమిటేమిటో రాసుకొచ్చింది.